VISARAANDHRA VIJAYAWADA—Phone No. 370

రిజిష్టరు నెం. 6097. 4 పేజీలు : ఒక అణా

విశాలాంధ్ర

సంపుటి 2 ★ విజయవాడ: శుక్రవారం; జనవరి 22; 1954 ★ సంచిక 306

ప్రజాసమస్యల పరిష్కారానికి ఐక్యప్రజాతంత్ర ప్రభుత్వస్థాపన అవసరం

క్విలన్‌లో శ్రీమతి రేణూచక్రవర్తి ఉద్ఘాటన

క్విలన్, జనవరి 21

కాంగ్రెసుపార్టీని ఓడించి ఐక్యప్రజాతంత్ర ప్రభుత్వాన్ని ఏర్పరుచుకొన్నట్లయితే ఇంతకాలంగా అణచబడివున్న ప్రజల సమస్యల పరిష్కారం కాగలదని పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి రేణూచక్రవర్తి ఇక్కడొక ఎన్నికసభలో ప్రసంగిస్తూ స్పష్టం చేశారు.

నేడే చూడండి
పారిస్ చిత్రం...
లంకా దహనం!

కొరియా యుద్ధఖైదీల విడుదల ప్రపంచ శాంతికి ప్రమాదకరం

అమెరికాచర్యను తీవ్రంగా విరసించుతూ డాక్టర్ కిచ్లూ ప్రకటన

కేరళ ఎన్నికల విధికి విరాళాలు పంపండి

శ్రీ ఎ. కె. గోపాలన్ విజ్ఞప్తి

ఎర్నాకులం, డిసెంబరు 19

"తిరువాన్కూర్ - కొచ్చిన్ ఎన్నికలు యావత్తు భారతదేశంలోనూ తీవ్రమైన సంచలనం కల్గిస్తున్నాయి. ఈ ఎన్నికల్లో అభ్యుదయ పక్షాల విజయంకోసం విరివిగా విరాళాలను పంపండి" అని భారత కమ్యూనిస్టు శాసనకులు శ్రీ ఎ. కె. గోపాలన్ ఒక విజ్ఞప్తి చేశారు.

ఆ విజ్ఞప్తిలో ఇంకా ఇలా ఉంది:

"బొంబాయి, కలకత్తా, అహమదాబాదు మున్నగునట్లే విరాళాల వసూళ్లు చేస్తున్నవైనం ఎంతో ఉత్తేజకరంగావుంది. పరాలంగా ఏర్పడి, హుండీల పట్టుకొని అక్కడ విరివిగా విరాళాలుచేస్తున్నారు. తిరువాంకూరు, కొచ్చిన్ ఎన్నికల నిధికోసమని తెలియగానే ప్రజలు పిలిచి మరీ విరాళాలు యిస్తున్నారు. ఒకానొక ఎవరో వచ్చారు లెమ్మనుకుని ముందు నాలుగణాలేసి, తర్వాత తిరువాన్‌కూరు - కొచ్చిన్ ఎన్నికలకోసమని తెలియగానే మళ్లీ పిలిచి రూపాయి వేశాడు.

కలకత్తాలో చేస్తున్న కృషి మరింత ప్రశంసనీయంగా వుంది. ఎక్కడో యిబ్బందికలిగి తిరగని ఒక మధ్య తరగతి వుద్యోగి హుండీ పట్టుకొని, తిరిగి 25 రూపాయలు వసూలు చేశాడు. కలకత్తా వీధుల్లో జనవరి 10 వ తేదీన 291 హుండీల విరాళాలకోసం తిరిగాయి. కలకత్తాకు 25 మైళ్ళ దూరాన వున్న క్షయ ఆస్పత్రిలోని రోగులు 18 రూపాయలు వసూలుచేసినదంపాయ ఫ్యాక్టరీల్లో కూడా యిలాగే వసూలు చేస్తున్నారు

కలకత్తాలో వుంది పది వేల మంది మలయాళీలే. అయినా బెంగాలు సహచరులతో కలిసి వారు చేస్తున్న కృషి చాలా శ్లాఘనీయం. వారు పది వేల రూపాయలు వసూలుచేసి పంపబోతున్నారు. ప్రజల్లోకిపోయి పరిస్థితులన్నీ వివరిస్తే ఎంతైనా డబ్బు వస్తుందని నా విశ్వాసం. ప్రజలు తప్పక సాయపడతారు. అందుకనే బొంబాయిలో కూడ 2 టీపుళ్లు, 4 మైక్‌లూ పెట్టుకుని ప్రచారం చేస్తూ విరాళాలు వసూలు చేస్తున్నారు.

ప్రతిచోటా బాగా ప్రచారం చేయండి హెచ్చుమంది ప్రజల్ని కలుసుకోండి. విరివిగా విరాళాలు వసూలు చేయండి. విరాళాలను "ఎ. కె. గోపాలన్, కమ్యూనిస్టుపార్టీ ఆఫీసు, రవిపురం, ఎర్నాకులం, తిరువాంకూర్ - కొచ్చిన్" అనే అడ్రసుకు పంపండి."

శ్రీ గోపాలన్ తన విజ్ఞప్తిలో కోరారు.

భారతదేశంచుట్టూ అమెరికా తన సైనికస్థావరాల నేర్పరుస్తున్నదని హెచ్చరిక

భోపాల్, జనవరి 20

అమెరికా ప్రాబల్యంగల కొరియాలోని ఐక్యరాజ్య సమితి సైన్యాధికారులు 20 వేల యుద్ధ ఖైదీలను విడిచిపెట్టడానికి నిర్ణయించడం ప్రపంచ శాంతికి భంగకరమే గాక కొరియా యుద్ధవిరమణ సంధికి కూడా విరుద్ధమని నేడు అఖిలభారత శాంతి సంఘాధ్యక్షుడు డాక్టర్ కిచ్లూ స్పష్టం చేశారు.

డాక్టర్ కిచ్లూ ఇక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ కొరియాలో యుద్ధవిరమణకు ముఖ్య పాత్రను నిర్వహించిన భారత ప్రజలనైనా, భారత ప్రభుత్వం వైఖరులను అత్యధికమైనబాధ్యత వహించేశారు. శాంతిని భంగపరచడానికి కుట్రలు పన్నుతున్నవారి యత్నాలను ఓడించే బాధ్యత మనపై గలదన్నారు. రాజకీయ నిపేక్షాలతో నిమిత్తం లేకుండా భారత ప్రజలంతా ఐక్యతతో కొరియాలోని యుద్ధవిరమణ సంధిని రక్షించడానికి సిద్ధంగా ఉన్నారని ప్రపంచం తెలుసుకొనేటట్లు చేయాలని డాక్టర్ కిచ్లూ విజ్ఞప్తి చేశారు.

కొరియా రాజకీయ సభలో ఎవరెవరు పాల్గొనాలన్న విషయంలో అంగీకారం కుదరక వాయిదాపడటం వలన ఆసియాలో శాంతికి భంగం కలిగే ప్రమాదం ఏర్పడిందని ఆయన అన్నారు. కొరియా సిద్ధవిరమణ సంధిని అమెరికా తనచిచ్చన్న కరచర్యలద్వారా ధ్వంసం చేయకుండా వెంటనే తగిన చర్యలను తీసుకోవాలని ప్రధాని నెహ్రూకు డాక్టర్ కిచ్లూ విజ్ఞప్తి చేశారు.

అమెరికా-పాకిస్తాన్ సైనికసంధిని గురించి డాక్టర్ కిచ్లూ ప్రస్తావించినలా అన్నారు:

ఇది ఆసియా ప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు అమెరికా నుండి వచ్చిన కొత్తదాడి. మూడో ప్రపంచ యుద్ధ ప్రమాదం ఇదివరకెన్నడూ లేనంత ఎక్కువగా నేడు ఇండియాకు దాపరించింది. ఇండియాచుట్టూ నేడు అమెరికా సైనిక స్థావరాల వలయాన్ని నిర్మించింది. భారత గడ్డపై ఫ్రెంచి, పోర్చుగీసు స్థావరాల్లో, సింహళంలో, నేపాల్‌లో, నేడు తూర్పు, పశ్చిమ పాకిస్తాన్‌లలో అమెరికా సైనిక స్థావరాలు ఏర్పడిన విషయాన్ని మనం జాగ్రత్తగా ఉంచుకోవాలి.

అమెరికా-పాకిస్తాన్ సైనికసంధికి వ్యతిరేకంగా ఇండో-చైనా, మలయాల్లో సామ్రాజ్యవాదుల యుద్ధాలకు ప్రతికూలంగా ఆసియా, ఆఫ్రికాలాటిన్ అమెరికాల్లోని వలస పాలనత్వానికి వ్యతిరేకంగా భారత ప్రజలను సమీకరించడం నేటి మన కర్తవ్యం.

బెర్లిన్ సభలో దూరప్రాచ్య సమస్యల చర్చ

పశ్చిమరాజ్యాలలో విభేదాలు

లండన్, జనవరి 19

నాల్గు అగ్రరాజ్య విదేశాంగ మంత్రుల బెర్లిన్‌లో సమావేశమయే ముందు పశ్చిమదేశాల మధ్య ప్రాథమిక సంప్రతింపులు కొనసాగించుకొంటాయి. దూరప్రాచ్య సమస్యలను గురించి చర్చించాలని సోవియటు విదేశాంగ మంత్రి పట్టుపడితే ఏమిటేయాలన్న విషయంలో పశ్చిమరాజ్యాలలో ఏకాభిప్రాయం లేదని తెలుస్తుంది.

బెర్లిన్ సమావేశంలో ఇండో-చైనా సమస్యను తావు లేకనెత్తుకొనుటకు ఫ్రెంచి యుద్ధ కార్యదర్శి పియరీడీ చెర్నే జనవరి 10 వ తేదీన ఒక ఉపన్యాసంలో తెలియజేశాడు.

బెర్లిన్ సభలో ఒక్క యూరప్ సమస్యలను ముఖ్యంగా జర్మనీని చర్చించాలని బ్రిటన్, అమెరికాలు అభిప్రాయ పడుతున్నాయి. బ్రిటిషు ప్రతినిధులలో యూరప్ సమస్యలలో ప్రవీణులయినవారున్నారు.

తన నిర్ణయాన్ని మార్చుకోడానికి తిమ్మయ్య విరాకరణ

న్యూఢిల్లీ, జనవరి 20

కొరియాలో ఎవరి ఖైదీలను వారికి అప్పగించాలన్న నిర్ణయాన్ని ఉపసంహరించుకొని, యుద్ధవిరమణ ఒడంబడికకు, ఖైదీ కమీషన్ బాధ్యతలకు అనుగుణమైన చర్యలు తీసుకోవలసిందని కోరుతూ ఉత్తరాది సర్వసేనాధిపతులు రాసిన జాబుకు జనరల్ తిమ్మయ్య జవాబు పంపాడని తెలుస్తుంది.

తన నిర్ణయాన్ని మార్చుకోవడం లేదనీ, ఎవరి ఖైదీలను వారికి అప్పగించడం తప్పక జరగుతుందనీ అతను తెలిపాడట.

పాకిస్తాన్‌కు అమెరికా సహాయం

ఆఫ్ఘనిస్తాన్‌లో ఆందోళన

కెయిరో, జనవరి 20

ఆఫ్ఘనిస్తాన్‌లో సైనిక స్థావరాలను సోవియటు కోరినదన్న వార్తను ఇటలీ ఆఫ్ఘనిస్తాన్ రాయబారి ఖండించాడు.

ఒక అరబ్ పత్రికకు ఇంటర్వ్యూ ఇస్తూ అతడింకా ఇలా అన్నాడు.

"పాకిస్తాన్‌కు అమెరికా చేసే సహాయం ఇరాక్ అధికార యాజమాన్యాన్ని పాంచలేదు అయినప్పటికీ ఈ వార్త ఆఫ్ఘనిస్తాన్ పత్రికలలోను, ఇతర ఆసియా దేశాలలోను ఆందోళన రేకెత్తించింది."

తిరువాన్‌కూర్ - కొచ్చిన్‌లో సెంట్రల్ జైల్‌కొట్టాయం కేసులో ప్రతిపక్షనాయకుడు థామస్ సహా 75 మంది ముద్దాయిలను నిర్దోషులుగా ప్రకటించాడు.

ఖైదీల అపహరణ తప్ప ఈఅప్పగింతమరేమీకాదు

★

నవచైనా వార్తాసంస్థ వ్యాఖ్యానం

హాంకాంగు, జనవరి 20

"ఇది ఖైదీల అపహరణ తప్ప మరేమీకాదు" అని ఈ వేళ ఐ. రా. స. పక్షానికి ఉత్తరాది ఖైదీల అప్పగింతను గురించి 'నవచైనా వార్తాసంస్థ' వ్యాఖ్యానించింది.

ఖైదీలను, మాతృదేశాలకు పోకుండా, అశుభ నిమిషంలోకూడా అడ్డగించేందుకు పాక్ మంజూరు ప్రాంతంలో అమెరికా సేవలు పాలుపంచుకొనియున్నాయని, కేసాంగ్‌లోని, వైవార్తా సంస్థ విలేఖరి తెలిపాడు.

"ఇప్పుడు అప్పగించబడుతున్న ఈ ఖైదీలను సింగ్మన్ రీ సేనల్లోకి, చాంగ్-కై-షెక్ సేనల్లోకి, బలవంతంగా సమీకరిస్తారని, కొందరిని అమెరికావారు తమ గూఢచారులుగా కూడా ఉపయోగిస్తారని ఇక్కడ బాహాటంగానే అనుకుంటున్నారని అతను రాశాడు

ఈ అప్పగింతను వ్యతిరేకిస్తూ ఉత్తరకొరియా సర్వసేనాని మార్షల్ కిమ్-ఇల్-సెన్, చైనా ప్రజా విమోచన దళాల సర్వసేనాని జనరల్ పెంగ్-టె హువాయ్ విడ్డూరం కలిగే జనరల్ తిమ్మయ్యకు నిన్న రాసినలేఖ పూర్తి పాఠాన్ని పెకిన్ రేడియో ఈ వేళ చాలసార్లు ప్రసారించింది.

ఖైదీల అప్పగింత పరిసమాప్తి

కాంతిసగర్, జనవరి 20

ఈవేళ ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభమైన ఖైదీల అప్పగింత, అర్ధరాత్రిలోగానే పూర్తి అయింది మొదటి నుంచి చివర వరకు సాఫీగా, ఏలాంటి అంతరాయం లేకుండా సాగిపోయిందట.

భారతీయాధికారుల అశ్రద్ధ

ఏదశలోనైనాసరే ఖైదీలు నిర్భయంగా మార్పిడిని కోరకచ్చులని భారత కాపలాదారుల పైకాధికారులూ, ఖైదీకమీషన్ అధికారులూ, మొదటి నుంచీ చెబుతూ వచ్చారు.

కాని ఈవేళ ఉత్తరాది ఖైదీలను ఐ. రా. స పక్షానికి అప్పగించే సందర్భంలో, అలువంటి ఖైదీలకు ధైర్యం కలిగించేందుకుగాని, వారి రక్షణకుగాని, భారత సేన ఏలాంటి కట్టుదిట్టాలూ చేయలేదని, పి. టి. ఐ ప్రత్యేక విలేఖరి ఒప్పుకోవక తప్పలేదు.

ఆదశలోకూడా మార్పిడిని కోరదలచుకున్నవారు, రక్షణ ఏర్పాట్లు లేకపోవడంచూచి, రహస్య ఏజంట్లు తమకేముప్రమాదం తూడుతుందోనని భయపడి, కోరక మెలకకుండా ఐ. రా. స. సేనల అధీనంలోకి పోయారు. ఇందులోనూ రహస్య ఏజంట్లు బాహాటంగానే ఆయుధాలు పట్టుకుని విహరించారు. అప్పటికే ఒక సందర్భంలోకి పైగా ఉత్తర కొరియా, చైనా ఖైదీలు, తమ ప్రాణాలకూ కూడా తెగించి, భారత సైనికులపట్టుకు తుంగెత్తుకొచ్చి, మార్పిడిని కోరారు. వారిలో 35 మంది చైనావారిని, ఒక ఉత్తరకొరియన్‌ని, వెంటనే ఉత్తరాదివారికి అప్పగించేశారు. తక్కిన వారిని లేపు అప్పగిస్తారు.

అలా భారతసైనికులపట్టుకు తప్పుకున్న ఒక ఉత్తర కొరియన్ ఖైదీ రహస్య ఏజంటొకడు తన్ని. పెక్కిలాక్కుపోతూంటే భారత సైనికులు అడ్డుపడి అతనిని కాపాడవలసి వచ్చింది.

అమెరికన్ల నీచత్వం

ఈవిధంగా మార్పిడిని కోరిన ఖైదీలను తరిమేసి ఉత్తరాదివారికి అప్పగించడం విషయంలోకూడా అమెరికా అధికారులు చాలా ఇబ్బందులు కలిగించారు. అలాంటి సందర్భాలలో ఖైదీకమీషన్ ప్రతినిధులు ఒకప్రత్యేక శిబిరంలోకి వచ్చి, తన భీదేబడడం మానాలు. కాని, బస్సు, పోలీసు ప్రతినిధులు

(మిగతా 4 వ పేజీలో)

కాంగ్రెస్ త్రివర్ణ పతాక ప్రతిష్టాపనతో కళ్యాణి కాంగ్రెస్ మహాసభ ఆరంభం

★

దేశ సమైక్యతకోసం కృతనిశ్చయంతో కృషి సలపాలని ప్రధాని నెహ్రూ ఉద్బోధ

కాంగ్రెసునగర్, జనవరి 21

రెండువందలమంది స్త్రీ పురుష వలంటీర్లు శాస్త్రీయంగా వందేమాతరం గీతం పాడుతుండగా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నెహ్రూ నేడు కాంగ్రెసు నగర్‌లో త్రివర్ణపతాకాన్ని ప్రతిష్ఠాపన జేశారు.

ప్రధాని నెహ్రూ కాంగ్రెసు పతాకాన్ని ఎగురవేస్తూ ఇలా ప్రసంగించారు:

మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా త్రివర్ణ పతాకానికి గల ప్రత్యేక ప్రాముఖ్యత పోలేదు. మీదు మిక్కిలి నేడుకేరళలో ప్రజలను సంఘటితపరచవలసిన అవశ్యకతదృష్ట్యా దాని ప్రాముఖ్యత ఇంకా ఎక్కువగానే ఉన్నదనే చెప్పవలసి ఉంది.

స్వాతంత్ర్యకోసం మనం సాగించిన పోరాటాలు, అందుకు బాధ్యతను తీసుకొన్న జాతీయులను, కార్యకర్తలను నేడు మనం జ్ఞాపకం చేసుకొంటున్నాం. స్వాతంత్ర్యం సాధించిన తరువాత మన బాధ్యతలు మరి తగినంత అధికమయ్యాయి. కష్టపడి ఎన్నో త్యాగాలతో సాధించుకొన్న స్వాతంత్ర్యాన్ని ప్రజలంతా సమైక్యతతో సంఘటితపరచుకోవలసిన అవసరం వుంది. నేటిపరిస్థితులలో మనం అత్యంత జాగ్రత్తతో మెలగాలి. ఎందువల్లనంటే మనం దేనికోసమైతే కలసి మనం సాధించుకొన్న స్వాతంత్ర్యాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది.

ఈనాడు-పెద్దగా గాలివాన ఉన్నప్పటికీ ఇన్నిచేలమధ్యగా ఇక్కడ మీరు సమావేశమైన దానికి బట్టే కృతనిశ్చయంతో మన లక్ష్యాలను జయప్రదంగా సాధించుకోగలమని స్పష్టపడుతోంది.

ఇలాంటి తుఫానులను ఎన్నో ఎదుర్కొని మన మాతృభూమి సమైక్యతను కాపాడుకొనేందుకు కలసి పురోగమించగలమనే విషయంలో ఎలాంటి సందేహం ఉండవలసిరాదు.

(తక్కిన వివరాలు 4 వ పేజీలో)

భారత ప్రజలకు డాక్టర్ జగన్ కృతజ్ఞత

బొంబాయి, జనవరి 20

బ్రిటిష్ కరయా ప్రధాన మంత్రి పదవినుండి తొలగించబడిన డాక్టర్ జకన్ నేడు ఇండియాను విడిచి వెళుతూ కరయా ప్రజలపట్ల సహాయ సానుభూతులను ప్రదర్శించినందుకు భారత ప్రజలందరికీ తన హృదయపూర్వక అభినందనాలను తెలియజేశారు.

డాక్టర్ జకన్, ఆయన సహచరులు బక్కాంకెయిరోలో నాలుగు రోజుల పాటుండి లండన్ చేరుకొంటారు. అక్కడ నుండి తమ స్వదేశానికి వెడతారు. స్వదేశానికి చేరగానే స్వాతంత్ర్యపోరాటాన్ని ఉధృతరూపంలో కొనసాగిందకలమని వారు తెలియజేశారు.

92 కోట్ల వ్యయంతో కూడిన హీరాకుడ్ డామ్ నిర్మాణం 1956 జూన్‌కు పూర్తికగుదని కేంద్ర ఇరిగేషన్ ఉపమంత్రి శ్రీ హాతీ తెలిపారు.

తుంగభద్ర ప్రాజెక్టు ప్రాంత అభివృద్ధి

స్పెషల్ ఆఫీసరు నియామకం

రాయలసీమ అభివృద్ధి బోర్డు రద్దుకై ఆంధ్ర ప్రభుత్వ నిర్ణయం

కర్నూలు, జనవరి 21

ఆంధ్ర ప్రభుత్వం రాయలసీమ అభివృద్ధి సంఘాన్ని రద్దుపరచి, దాని స్థానంలో తుంగభద్ర ప్రాజెక్టు ప్రాంతాభివృద్ధికోసం స్పెషల్ ఆఫీసరును నియమించడానికి నిశ్చయించింది. ఆంధ్రాభివృద్ధి శాఖయే ఇకముందు రాయలసీమ అభివృద్ధిబోర్డుయొక్క కార్యకలాపాల్ని చూస్తుంది.

ఈ నెలతద్దాలుగక తేదీతో వెలువడిన ప్రభుత్వపు అజ్ఞలలో ఆంధ్ర ప్రభుత్వం రాయలసీమకు ప్రత్యేకంగా అభివృద్ధి బోర్డు వుండవలసిన పనిలేదని నిర్ణయించినట్లు వ్రాసింది ఆ బోర్డు చేస్తూ వచ్చిన పని ఆంధ్రాభివృద్ధి శాఖయే ఇక ముందు చూస్తుంది.

అయితే తుంగభద్ర ప్రాజెక్టు ప్రాంతాల అభివృద్ధికోసం ఒక స్పెషల్ ఆఫీసరును నియమించ నిశ్చయించారు.

రాయలసీమ బోర్డులోని డైరెక్టరు, డిప్యూటీ డైరెక్టరు మొదలైన పదవులన్నింటినీ రద్దుచేశారు.

రాయలసీమ ప్రాంతాల అభివృద్ధికోసంఅంటూ 1949 ఆగస్టులో సంయుక్త ముద్రాను ప్రభుత్వం ఒక బోర్డును నియమించింది. మరల 1952 లో ఈ బోర్డు పేరుమీద సంయుక్త ముద్రాను ప్రభుత్వం ఏటా 70 వేల రూపాయలను మాత్రం ఖర్చుచేసింది.

స్పెషలాఫీసరుగా పి. వి. సుబ్బారావు?

కర్నూలు, జనవరి 21

హైదరాబాద్ ప్రభుత్వం రెవెన్యూ బోర్డు సభ్యులుగా పనిచేసే ఒకప్రత్యేక విశ్రాంత పి. వి. సుబ్బారావుగారిని తుంగభద్ర ప్రాజెక్టు ప్రాంతాభివృద్ధికోసం స్పెషల్ ఆఫీసరుగా ఆంధ్రప్రభుత్వం నియమించవలదని నమ్మకంగా తెలుస్తుంది.

ఆస్ట్రియాను యుద్ధవేదిక చేయాలని ప్రయత్నం

అమెరికా మద్దతుతో పశ్చిమ జర్మనీచేస్తున్నదని 'ఇజ్వెస్తియా' వ్యాఖ్య

లండన్, జనవరి 20

సైనిక దురాక్రమణకు ఒక వేదికగా ఆస్ట్రియాను తయారుచేసి దాని స్వాతంత్ర్యాన్ని నాశనంచేయడానికి అమెరికా మద్దతుతో పశ్చిమజర్మనీ ప్రయత్నించుతూందని సోవియటు ప్రభుత్వ పత్రిక "ఇజ్వెస్తియా" నేడు వ్యాఖ్యానించింది.

"ఇజ్వెస్తియా"వారిని వ్యాఖ్యాన్ని "టాస్" వార్తా సంస్థ ప్రచురించింది.

"ఇజ్వెస్తియా" ఇలా ఇలా వ్రాసింది:

"ఆస్ట్రియాలో అమెరికా ఆయుధ పాటుగ్రిగిడ్డంగులు నిర్మించుతున్నారు. బాంబర్లు దిగడానికి విమానాశ్రయాలను నిర్మించుతున్నారు ఇలాగే తమ తరపైనిక కట్టడాలు నిర్మించుతున్నారు.

"పశ్చిమ జర్మన్ గుత్తవ్యాపారులు, వారిని రక్షిస్తున్న అమెరికావారు ఆస్ట్రియా ఆర్థిక విభాగాన్ని పశ్చిమ జర్మనీలోని యుద్ధపరిశ్రమలకు తోడుగా తయారు చేస్తున్నారు.

"ఆస్ట్రియాలోని పూర్వపు జర్మన్ పెట్టుబడులను పశ్చిమ జర్మన్ పారిశ్రామిక వేత్తలు అప్పగించే విషయమై ఆస్ట్రియా సరిపాలకులు, బాన్ (పశ్చిమ జర్మనీ) అధికారుల మధ్య రహస్య సంభాషణలు కొనసాగుతున్నాయి.

"యూరప్ సైన్య పతాకం క్రింద పునర్నిర్మించబడుతున్న నూతన జర్మన్ సైన్యానికి అదనపు బలంగా ఆస్ట్రియా వారులను తయారు చేయాలని రహస్యంగాను బహిరంగంగాను ప్రయత్నాలు కొనసాగుతున్నాయి."

పశ్చిమజర్మనీ గుత్తవ్యాపారులు, వారిని రక్షిస్తున్న అమెరికావారు ఆస్ట్రియా ఆర్థిక విభాగాన్ని పశ్చిమ జర్మనీలోని యుద్ధపరిశ్రమలకు తోడుగా తయారు చేస్తున్నారు.

కళ్యాణి కాంగ్రెస్ నగర్‌లో పెద్దపెట్టున గాలివాన

★

విషయనిర్ణయసభకు నిర్మించబడిన సుందరమైన పెండాల్ సర్వనాశనం

కాంగ్రెసునగర్, జనవరి 21

ఈవేళ ఉదయం కళ్యాణిలో పెద్ద గాలివాన రావడంవలన కాంగ్రెసు నగర్‌కు చేసిన అలంకరణ బాగుకరకు ధ్వంసమైంది. ప్రతినిధుల కోసం నిర్మించబడిన రెండు గుడారాలు సర్వనాశనమయ్యాయి.

ఉదయం జరుగవలసిన యువజన మహాసభను సాయంకాలానికి వాయిదా వేశారు. సభకు అధ్యక్షతవహించవలసిన కేంద్ర సమాచార శాఖామంత్రి డాక్టర్ కేస్కార్‌కు జలుబువలన గొంతు నొప్పి పట్టుకున్నది.

ప్రధాని నెహ్రూ మహాంపేసిన రెండంతస్తుల మేడకూడా గాలివాన ఫలితంగా దెబ్బతిన్నది. విషయ నిర్ణయ సభకోసం ప్రత్యేకం నిర్మించిన డేరాలు గాలికి పూర్తిగా ఎగిరిపోయాయి. మహాసభకు నిర్మించబడిన వేదిక, ప్రధాన పెండాలుకూడా చాల దెబ్బతిన్నది.

కాంగ్రెసు కార్యవర్గ సమావేశాలు జరగడానికి అతికష్టంగా నిర్మించబడిన పెండాలుకూడా గాలివాన ఫలితంగా ధ్వంసమైపోయింది. తత్ఫలితంగా కార్యవర్గం దగ్గరలోవున్న ఒక చిన్న పాఠశాలలో తమ సమావేశాన్ని జరుపుకోవలసి వచ్చింది.

నెహ్రూ మహాంపేసిన మేడను మరామ్మత్తు చేయడానికి పెంటనే పని వారిని సమీకరించారు. ఈ వేళ సాయంత్రం విషయ నిర్ణయసభ జరగవలసి ఉంది. అందుకనుగా దానిని బాగు చేయడానికి పెంటనే పనివారు, వాలంటీర్లు పూనుకొన్నారు.

జైళ్లసమస్యపై సమాలోచనలు

అంధ్ర మైసూరు ప్రభుత్వ ప్రతినిధుల సమావేశంలో

కర్నూలు, జనవరి 21

ఆంధ్రరాష్ట్రపు జైళ్ళ సమస్యపై సమాలోచనలు జరపడానికై ఈ నెల 25 వ తేదీన ఆంధ్ర, మైసూరు ప్రభుత్వాల ప్రతినిధులిక్కడ సమావేశం అవుతారు. ఈ సమావేశంలో మైసూరు ప్రభుత్వం తరపున మైసూరు ప్రధాన కార్యదర్శి, ఆర్థిక కార్యదర్శి, బళ్ళారి జిల్లా కలక్టరు పాల్గొంటారు. ఆంధ్ర ప్రభుత్వం తరపున ప్రధాన కార్యదర్శి, ఆర్థిక కార్యదర్శుల న్యాయ, జైళ్ళ ఇన్‌స్పెక్టరు జనరలు పాల్గొంటారు.

కేంద్రచట్టాల క్రింద శిక్షితులైనఖైదీలు

కర్నూలు, జనవరి 21

కేంద్ర ప్రభుత్వపు చట్టాల క్రింద శిక్షింపబడి, ఆంధ్ర ప్రభుత్వ క్షమాదాన సౌకర్యం పొందలేక పోయిన ఆంధ్ర రాజకీయ ఖైదీలను విడుదల చేసేటందుకై ఆంధ్రప్రభుత్వం కేంద్రానికి వ్రాసినదని తెలుస్తుంది. ఆయా ఖైదీల కేసులు, శిక్షల వివరాలను కేంద్రప్రభుత్వం కోరుతూ వ్రాసింది. ఆంధ్ర జైళ్ళ ఇన్‌స్పెక్టరు జనరలు ఆ వివరాలను సేకరించి పంపుకున్నారని తెలుస్తుంది.

త్వరలోనే వారి విడుదల జరగవచ్చునని అధికారులు చెపుతున్నారు.

కొరియా సమావేశం గురించి చర్చలు

పారిస్ ముజాయిమ్, జనవరి 20

అటు ఉత్తరాది ఖైదీలు ఐ. రా. స. పక్షానికి అప్పగించబడుతున్న సమయంలోనే, ఇటు, కొరియా ప్రాథమిక చర్చలను తిరిగి ప్రారంభించడం గురించి సమాలోచనలు జరపేందుకు ఉభయ పక్ష ప్రతినిధివర్గ ఉద్యోగులు సమావేశమయ్యారు.

1954 జనవరి 22 శుక్రవారం
విజయ సంవత్సర
పుష్య బహుళ
తదియ ఉ. 9-54
మఘ ఉ. 7-53

విశాలాంధ్ర

22-1-54 శుక్రవారం

కానూరు-పెండ్యాల పోలీసు దౌర్జన్యాలు

పశ్చిమ గోదావరిజిల్లాలోని కానూరు, పెండ్యాల రైతులపై పోలీసుదౌర్జన్యం మళ్లీ హద్దులు మీరుతున్నట్టు వార్తలు వస్తున్నాయి. (నిన్నటి "విశాలాంధ్ర"లోరిపోర్టు ప్రకటించాం)

జమీందారుకీ, రైతులకీ మధ్య ఆ గ్రామాల్లో చాలకాలంగా తగాదాలు జరుగుతున్నాయి. అనాది సిద్ధంగా రైతులు అనుభవిస్తున్న లంక భూముల్ని జమీందారు అపహరించాలని చూడటమే యీ తగాదాలకు మూలకారణం.

కొన్నేళ్లుగా తగాదాలు పడుతున్న యీ వ్యవహారంలో నిష్పాక్షికమైన విచారణ జరిపి, రైతుల హక్కుభుక్తాలను ప్రభుత్వం కాపాడివుంటే పరిస్థితు లేనాడో చక్కబడేవి.

కాని ప్రభుత్వం జమీందారు పక్షం వహించింది. అంగబలంతోనూ, అర్థబలంతోనూ రైతుల్ని భూములనుంచి తొలగించాలని జమీందారు సాగించే దురంతాలన్నిటికీ ప్రభుత్వం మద్దతిచ్చింది.

ఫలితంగా మూడేళ్ళనుంచి ఆ గ్రామాలు పోలీసు రాజ్యంలోనే కాపురం చేయవలసి వచ్చింది. ఈ మూడేళ్ళనుంచీ అక్కడ పోలీసు క్యాంపు నడుస్తూనే వున్నది. జమీందారు నిత్యం తెచ్చిపెడుతున్న గిల్లికజ్జాలలో పోలీసులు చేయి వేసుకుని, రైతాంగాన్ని హింసిస్తూనే వున్నారు.

పోలీసు క్యాంపు ఎత్తివేయాలనీ, రైతులకు భూములపై అధికారం దఖలువర్చాలనీ అనేక పర్యాయాలు శాసనసభ్యులు, రైతులూ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ వచ్చారు.

అయినా ప్రభుత్వం తన ధోరణిని మార్చుకోలేదు. పైపెచ్చు అక్కడి పోలీసుల దౌర్జన్యాన్ని గురించి ప్రభుత్వ దృష్టికి తెచ్చిన ప్రతిసారీ రైతాంగంపై పోలీసు దౌర్జన్యం ఉధృతమౌతున్నది. ఉత్తరువుల్యానికి స్త్రీలనుసైతం అవమానించే అఘాయిత్యానికి పోలీసులు పూనుకుంటున్నారు. జమీందారు ఏజంట్లు కత్తులు ఝుళిపిస్తూ గ్రామాల్లో విచ్చలవిడిగా విహరిస్తున్నప్పుడు పోలీసు అధికారులకు ఫిర్యాదు చేస్తే, గుడ్లు వప్పగించి చూస్తున్నారే గాని, అదేమని అడిగిన పాపాన పోవడంలేదు. పైపెచ్చు "ఎవరినైనా పొడవనివ్వండి; తర్వాతి మాట చూద్దాం" అంటున్నారట. పోలీసు అధికారులు యిలాగే ప్రవర్తిస్తుంటే జమీందారు ఏజంట్లు ఆకాస్త వసీ చేసి చూపించేటట్టే వున్నారు. మాకు వస్తున్న వార్తల్నిబట్టి పరిస్థితులు అంత తీవ్రంగా విషమించేటట్టే కన్పడుతున్నాయి.

ప్రభుత్వం యీ అఘాయిత్యాలను అవుతుందా అవదా—అనేదే యిప్పుడున్న ప్రశ్న. ఆపడలదుకుంటే దౌర్జన్యాలు

సోవియట్ నృత్య నాటిక ప్రదర్శన

జస్టిస్ చాగ్లా అధ్యక్షతన బొంబాయి థియేటర్‌లో

బొంబాయి, జనవరి 19

భారత ప్రభుత్వ ఆహ్వానంపై ప్రస్తుతం మనదేశంలో పర్యటించివున్న సోవియట్ సాంస్కృతిక ప్రతినిధివర్గంవారు గతరాత్రి ఇక్కడి ఎక్సెల్సియర్ థియేటర్‌లో తమ మొట్టమొదటి ప్రదర్శనను నిర్వహించారు. థియేటర్ ప్రేక్షకులతో కిక్కిరిసి పోయింది.

బొంబాయి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ యమ్. సి. చాగ్లా సోవియట్ సాంస్కృతిక ప్రతినిధులకు స్వాగతం చెపుతూ రష్యా తన శేషంలోని ప్రఖ్యాత కళాకారులను పంపి వారి కళానైపుణ్యతను భారతీయులు స్వయంగా తెలుసుకొనేందుకు అవకాశం ఇచ్చినందుకు తన సంతోషాన్ని ప్రకటించారు. సోవియట్ రష్యాలో నృత్యనాటిక (బాలెట్) దాదాపు అత్యున్నత స్థాయిని అందుకొన్నదని న్యాయమూర్తి చాగ్లా పేర్కొంటూ, ఆందువల్ల ఈ కళాకారులు మనదేశం రావడం చారిత్రక ఆనందకరంగా ఉన్నదని తెలిపారు.

ఈ ప్రతినిధివర్గం రాకకు రాజకీయ ప్రయోజనాలు కలవని అక్కడక్కడ విమర్శలున్నా గుసగుసలను జస్టిస్ చాగ్లా తీవ్రంగా నిరసిస్తూ యిలా అన్నారు:

"ఇండియా ప్రజాస్వామిక విధానాన్ని తన ధ్యేయంగా పెట్టుకొన్నదని అందరికీ పరిస్థితులలో రాజకీయాలకీ మాకటం శుద్ధ అవివేకం అనిపించుకొంటుంది. సోవియట్ కళా నైపుణ్యాన్ని చూసి మెచ్చుకోవడం అపరాధమా? కళకు సరిహద్దులులేవు కళతో రాజకీయాలను ముడిపెట్టి తోసివేయడమంటే మానవజాతికి ద్రోహం చేయడమే కాగలదు."

సోవియట్ ప్రతినిధివర్గ నాయకుడు యమ్ బెల్యాలవ్ సమాధానం చెపుతూ బొంబాయి పౌరులు తమకిచ్చిన బ్రహ్మాండమైన సన్మానానికి ప్రతినిధివర్గం తరపున తమ్మార్కులు పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఒక దేశాన్నొకటి మరొక దేశానికి ఈ విధంగా సాంస్కృతిక ప్రతినిధివర్గాల రాకపోకల వలన సోవియట్ రష్యా ఇండియాల మధ్య దేశాన్ని స్నేహం మరింత వృద్ధిపొందుతుందని దృఢత్వం కలదన్నారు.

సోవియట్ కళా ప్రదర్శనం ఇండియా, సోవియట్‌రష్యాల జాతీయ గీతాలతో ప్రారంభమైంది.

ప్రదర్శన ఇచ్చిన కళాకారుల్లో ప్రఖ్యాత బోల్షివిక్ థియేటర్‌కు చెందిన మాస్కో ప్లైసెట్స్కయా కూడా ఉన్నారు. ప్రదర్శన పూర్తి కాగానే థియేటరులో ప్రేక్షకులంతా ఆనంద పరవశులై 15 నిమిషాలపాటు కరతాళధ్వనుల ద్వారా తమ హర్షాన్ని తెలిపారు. ప్రేక్షకుల కోర్కెపై కళాకారులంతా వేదికమీదనుండి కొంత సేపు నిలబడ్డారు.

హైదరాబాదులో కార్మికులకు ఇండ్లు

సెప్టెంబరు నెలాఖరుకు నాలుగువేల సిద్ధమవుతాయట

హైదరాబాద్, జనవరి 20

స్థానిక స్వపరిపాలన మంత్రి శ్రీ ఆనందరావు గత రాత్రి ఆలిండియా రేడియో స్టేషన్, హైదరాబాద్‌నుండి మాట్లాడుతూ, ఈ సంవత్సరం హైదరాబాదు రాష్ట్రంలోని పారిశ్రామిక కార్మికులకు 2,220 ఇండ్లు నిర్మించే పథకాన్ని కేంద్రం మంజూరు చేసిందని చెప్పారు.

ఇండ్ల నిర్మాణానికి రు. 59,94,000 ఖర్చు అవుతుందని, ఈ ఖర్చులో నూటికి యాభైపాళ్లు సబ్సిడీగాను, తక్కినది అప్పుగాను కేంద్రం భరిస్తుందని కూడ అయన తెలియజేశారు. 500 ఇండ్లు రాష్ట్ర కేంద్రంలోను, తతిమ్మవి వివిధ జిల్లాలోను నిర్మించబడతాయని శ్రీ ఆనందరావు గారు అన్నారు.

1953 జనవరి నెల మధ్యభాగంలో రు. 46,44,000 ఖర్చుతో 1,720 ఒంటి గదుల నిర్మాణం ప్రారంభమై ఇప్పటికి 360 గదులు పూర్తి అయినవని, తక్కిన వాటిపని ఈ సంవత్సరం సెప్టెంబరు నెలాఖరుకు ముగుస్తుందనే ఆశాభావం వెలుబుచ్చారు. ఈ విధంగా మొత్తం 3,940 ఇండ్లు తయారై సెప్టెంబరు నెలాఖరుకు కార్మికులకు కాపురం పెట్టడానికి వీలవుతుందని కూడా ఆయన అన్నారు.

పాత బట్టల మిల్లు మూసివేత

మరంగలు, జనవరి 19

మరంగలు పట్టణ కమ్యూనిస్టుపార్టీ జనరల్ బాడీ నిన్న సాయంకాలం శ్రీ టి. సూర్యనారాయణరెడ్డిగారి అధ్యక్షతన క్రింద తీర్మానం అయింది

ట్రిబ్యూనల్ తీర్పును దిక్కరించి పాతబట్టల మిల్లులను మూసివేసి 1800 మంది కార్మికులను నిరుద్యోగులను చేసిన మేనేజ్‌మెంటుపై ప్రభుత్వం తక్షణం చర్య తీసుకోవాలని సమావేశం కోరింది.

ఉరుములు-మెరుములు

"హైకోర్టును స్థాపించుటకు కారణములేమీ విశాలమైన భవనాలు, అచ్చయంత్రంతోనూ అన్నీ ఉన్నందున నేటి విశాఖలో తాత్కాలికంగా హైకోర్టు స్థాపించుటకు మంత్రివర్గం నిశ్చయించింది"

(లండన్ సభలో తెన్నేటి వారి వాదన)

భవనాలు, యంత్రాలేగా తమ్ము బలపరచవలసిన శాసన సభ్యులుకూడా విశాఖ ప్రాంతంలో ఉన్నారని కూడ సెలవిచ్చియుంటే బాగుండేది.

♦ ♦ ♦

"దేశము స్వతంత్రం కాంగ్రెస్ స్వతంత్రం అభిమానం నన్నిలదుకు కోచనీయం."

(అఖిలభారత కాంగ్రెసు కమిటీ కార్యదర్శుల నివేదికలో ఒక భాగం)

అధికారాన్ని దుస్తకతం చేసుకున్న తమ పెద్దన్నయ్యలే విశేష అభిమానులుగా ఉన్నప్పుడు యిక అబ్బురమా?

♦ ♦ ♦

"బ్రూనా రాష్ట్రాలను వెంటనే ఏర్పరచాలని అన్ని పార్టీలూ ఏకకంఠంతో కోరాలవడం తొందరపాటు చర్యకు ప్రభుత్వాన్ని ఉత్తేజితం చేయడం అవుతుంది. కాంగ్రెసు

చేస్తున్న పోలీసులపై చర్యతీసుకోవాలి. కత్తులు పుచ్చుకు తిరుగుతున్న జమీందారు ఏజంట్లను అరెస్టు చేయాలి. ఆ లంక భూములపై రైతులకు హక్కుభుక్తాలు కల్గించి, ఆగలు ఆ తగాదానే త్రుంచి పారేయ్యాలి.

ఈవిధమైన చర్యలు తీసుకోవడంతకాలం ఉక్కడజరిగే అఘాయిత్యాలన్నిటికీ ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వస్తుందని మా హెచ్చరిక.

వాదులు అట్టి ప్రయత్నాలలో పాల్గొనరాదు."

(అఖిల భారత కాంగ్రెసు కమిటీ కార్యదర్శుల నివేదికలో మరొక భాగం)

కాంగ్రెసు మూడు దశాబ్దాలపాటు ప్రచారం చేసిన విధానాన్ని యితర పార్టీలు బలపరచడం మహా నేరమైనదన్న మాట! అట్టి "నేర్పు"లతో కాంగ్రెసువాదులు చేసుకు కలిసితే తమ మనుగడకు ముప్పు వాటిల్లుతుందనే భయంతో కాబోయ్ అట్టి ఆక్షేపం విధించడం?

♦ ♦ ♦

"దీని (రంగవల్లి(ప్రణాళిక)యెడల ప్రజలలో చాల తూష్ణీభావం కనబడడం శోచనీయం. ఇందుకు కారణం దీన్ని గురించి తగినంత ప్రచారం జరక్కపోవడమే."

(పై నివేదికలో మరొక భాగం)

పంచవర్ష ప్రణాళికనుగూర్చిన ప్రచారం ఎక్కువయే కొద్దీ ప్రజల్లో దానిపట్ల తూష్ణీభావం హెచ్చుతోంది. ఆ ప్రణాళికయొక్క మాహాత్మ్యమేమది!

♦ ♦ ♦

"ఆంధ్రదేశంలో యిటీవలి పరిణామాలు చూస్తే పార్టీ పరిస్థితి అయోమయంగా ఉంది."

(పై నివేదికలో మరొక వాక్యం)

ఈ అయోమయావస్థనుంచి బయటపడాలంటే, మైనారిటీ పార్టీగా ఉన్న కాంగ్రెసు రాజ్యమేలుతున్న సంకీర్ణ కూటమిలో కలవడమే మార్గం.

♦ ♦ ♦

"కొరియాలో తటస్థరాజ్య సంఘంలోని భారతీయ ప్రతినిధులు, భారతీయ కార్యకులు సేవలు చేసిన తనిని [illegible] కమిటీ తన నివేదికలో ప్రశంసించింది."

([illegible] వార్త)

22,000 మంది యుద్ధ ఖైదీలు అమెరికా మారణకుల చేతుల్లో [illegible] జనవరి తిమ్మయ్యగారి ప్రశంసాపత్రం!

పరంపరా ఐక్యప్రజాపోరాటాలద్వారానే ప్రజాతంత్ర ప్రభుత్వస్థాపన సాధ్యం

తేలప్రోలు బహిరంగసభలో తరిమెల నాగిరెడ్డిగారిస్పష్టీకరణ

"విశాలాంధ్ర" నిధికి వెయ్యినూటపదహార్ల బహూకరణ

విజయవాడ, జనవరి 20

ప్రజలను విస్మరించి, బ్రిటిషు సామ్రాజ్యవాదుల, సంస్థానాధీపతుల, భూస్వాముల ప్రయోజనాలనే ప్రధానంగా కాపాడేందుకు పూనుకొన్న ఈకాంగ్రెసు రాజ్యంలో ప్రజలు నిరంతరం ఆందోళనచేస్తూ ఐక్య పోరాటాలను సాగించినప్పుడే వారి కోర్కెలు ఫలించడం సాధ్యపడుతుందని ఆంధ్ర శాసనసభా ప్రతిపక్ష నాయకుడు శ్రీ తరిమెల నాగిరెడ్డిగారు స్పష్టం చేశారు.

నిన్నరాత్రి ఇక్కడికి 20 మైళ్ల దూరంలో ఉన్న తేలప్రోలు గ్రామంలో జరిగిన పెద్ద బహిరంగసభలో శ్రీ నాగిరెడ్డిగారు ప్రసంగిస్తూ పై విధంగా అన్నారు.

గత మూడు రోజులుగా ఈ గ్రామంలో జరగుతున్న కృష్ణాజిల్లా కమ్యూనిస్టు కమిటీ విస్తృత సమావేశం సమాప్తమైనందున్నా ఈ బహిరంగ సభ జరిగింది.

సభకు కృష్ణాజిల్లా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ కొండపల్లి సీతారామయ్యగారు అధ్యక్షత వహించారు.

వ్యవసాయ కనులు ముక్కురంగా ఉన్నప్పటికీ కమ్యూనిస్టు నాయకులు సందేశాలను వినడానికి వేలకొలది వచ్చారు ప్రజలు సభకు విచ్చేశారు.

మొట్టమొదట కడప జిల్లా కార్యదర్శి శ్రీ కొండారెడ్డిగారు జిల్లాలో కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులుగా శాసనసభకు, పార్లమెంటుకు ఎన్నుకొనబడిన సభ్యులను సభికులకు పరిచయంచేశారు. ఆ తరువాత నుంచి ఆంధ్రదేశపు నుదర్భాలలో గ్రామములో జరిగిన ఎన్నికల పోరాటాలలో గెలుపొందినవారికి శ్రీ నాగిరెడ్డిగారు బహుమతులు నిచ్చారు.

కొండపల్లి సీతారామయ్యగారి విజ్ఞప్తి

సభకు అధ్యక్షత వహించిన కృష్ణాజిల్లా కమ్యూనిస్టు నాయకుడు శ్రీ కొండపల్లి సీతారామయ్యగారు ప్రసంగిస్తూ మధురలో భారత కమ్యూనిస్టు పార్టీ మహాసభ జేసిన నిర్ణయాలను, పార్టీ విధానాన్ని వివరించారు. చేతికి చిక్కిన అధికారాన్ని అలాగే ఉంచుకోడానికి కాంగ్రెసు ఏ విధంగా ప్రాంతీయ విభేదాలను, కులతత్వాలను రెచ్చగొట్టుతున్నదో బట్టబయలు చేశారు.

సమైక్యతతో పోరాడి జాతీయాన్ని సాధించుకొన్నట్లే ప్రజలు కాంగ్రెసు తప్పులకు లోను కాకుండా కాంగ్రెసు ప్రభుత్వ స్థానే ప్రజల కష్టాలను అవసరాలను తీర్చే ఐక్య ప్రజాతంత్ర ప్రభుత్వ స్థాపనకు పోరాడి సాధించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ నాగిరెడ్డిగారు ప్రసంగిస్తూ ఎన్నికలవరకు మూడు సంవత్సరాలు పాటు కాంగ్రెసు పాలకులు ఆంధ్రలో సాగించిన ఘోరాలు హింసాకాండను వివరించారు నిర్బంధవిధానాన్ని మరి నిబ్బరంతో ప్రతిఘటించి ఆంధ్రప్రజలు అఖిల భారతానికే ఏరితిగా ఆదర్శప్రాయులయ్యారో తెలిపారు. కాదన్న కాంగ్రెసు ప్రభుత్వాన్నుండి ప్రత్యేక రాష్ట్రాన్ని ఆంధ్ర ప్రజలు పోరాడి సాధించుకొన్న విషయం ఇతరరాష్ట్రాల ప్రజలను ఎలా ఉత్తేజపరిచిందో తెలుపుతూ ఇంకా యిలా అన్నారు:

ఉన్నతాధికారుల సంఘ నియామకంలోని బూటకం

తెలుగుభాష మాట్లాడేవారందరికీ కలిపి విశాలాంధ్ర, మరాఠీ మాట్లాడేవారందరికీ కలిపి మహారాష్ట్ర, కన్నడం మాట్లాడేవారందరికీ కలిపి మహాకర్ణాటక రాష్ట్రాలు యివ్వాలని చిన్న పిల్లల నడిగినా చెబుతారు దానికి నిపుణులు ఉన్నతాధికార సంఘం జేసి కనుక్కోవలసిన పనిలేదు. ఉన్నతాధికార సంఘం భాషాప్రయుక్త రాష్ట్రాల నిర్మాణాన్ని నట్టేట కలపడానికి ఏర్పడింది. విశాలాంధ్ర యేర్పడకుండా అడ్డు పడేటందుకు ఏర్పరచబడ్డ సంఘం ఈ సంఘం భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు [illegible] తప్పుడు సారు

[illegible] రాష్ట్రం కట్టి [illegible] పడుతుంది. [illegible] పోరాడుతుంది. [illegible] మాట్లాడుతూ [illegible] ఆంధ్ర మంత్రి

లక్షల ఖర్చు అవుతుంది. ఈ ఖర్చులో సగం రైతులే భరించుకొనవున్న ప్రభుత్వం ఆ స్కీమును ప్రారంభించలేదు. కాని ఏడువందల కోట్ల రూపాయల ఆస్తివున్న వైజాగ్ నవాబు "బీదవాడం" చెప్పి ప్రభుత్వం అతని కట్టుబడి పోమణకు యేడాదికి కోటిరూపాయలు యిస్తున్నది. కోటిరూపాయలు మన జీవితాలలో ఎన్నడైన లెక్కపెట్టామా?

మద్యపానిషేధం యెందుకూ పనికి రానిది. ప్రభుత్వానికి ఆదాయం నష్టమేగాక మద్యపానిషేధం అమలుజరగడం లేదు. గ్రామాలలో భూస్వాములు తమ వ్యతిరేకతనుమీద కక్షసాధించుకోడానికి సారా బట్టీపెట్టారని చెబితే పోలీసులు వాలడానికీ, వారు లంచాలు గుంజడానికీ, కేసులుపెట్టి కోర్టులచుట్టూ తిప్పడానికి మద్యపానిషేధం తోడ్పడుతున్నది. ప్రజాందోళన ఫలితంగా మద్యపానిషేధచట్టంలోని ఒక సంఘాన్ని ప్రభుత్వం నియమించాల్సి వచ్చింది. ప్రజల శక్తికి ఇది ఒక విజయం.

ప్రజావిరోధులపట్ల ఉదాసీనత

కాంగ్రెసు ప్రభుత్వ స్వభావం తెల్పడానికి యింకో ఉదాహరణ చెబుతాను. బిర్లా పెద్ద కోటీశ్వరుడు. అతగాడు ఎనిమిదికోట్ల రూపాయల పన్నులు ఎగకొట్టినట్లుగ ప్రభుత్వ విచారణ సంఘమే నిర్ణయించింది. పన్నులు యివ్వకుండ ప్రభుత్వం బిర్లాను కాళ్ళు కళ్ళుపడి ప్రార్థిస్తున్నదేగాని పనూనా చేయలేకపోతున్నది. కాని మా అనంతపురం జిల్లాలో ప్రభుత్వం రైతులు కుంటలు కుండక శిస్తు చెల్లించలేకపోతే శిస్తు వసూళ్ళకిందా పేద రైతుల యిళ్ళువాకిళ్ళు జప్తు జేసింది.

తెలంగాణలో పట్టపగలు మనతెలుగుబిడుచులమానాన్ని నడిబీధులలో చెరిపించిన కాశిరత్నీకి ప్రభుత్వం సకల మర్యాదలు చేసి లక్షల ఖర్చు పెట్టి విచారణ జేసింది కడపజిల్లా బద్వేలు తాలూకాలో చెల్లెలును చెరచడం అన్నను నిర్బంధించిన పరమ కిరాతకుని కెట్టి శిక్షాలేదు. కాని యీ కిరాతకుల నెరిరించిన వారికి విచారణ లేకుండానే జైళ్లు.

రాష్ట్రంలో లక్షల ఎకరాల బంజరు భూములున్నవి. దాన్ని వ్యవసాయ కూలీలకు సాగు చేసుకోడానికి ఇమ్మని కమ్యూనిస్టుపార్టీ ఎన్నోసార్లు శాసన సభలోను బయట చెప్పింది. చెపుతున్నది. కాంగ్రెసు ప్రభుత్వానికి వీన్నిసార్లు చెప్పినా తలకెక్కలేదు. దానికి బాగా చెమడు బట్టింది. శాసన సభలో ఏ బిల్లు తెచ్చినా కాపు గెలుస్తాయనే ధైర్యం ప్రభుత్వానికి లేదు. ఎప్పుడూ ఊంటామో ఊడతామో అని భయపడుతూనే వుంటుంది. కమ్యూనిస్టు పార్టీ చేస్తున్న ఆందోళనను, శాసన సభలో కమ్యూనిస్టు సభ్యులు చేస్తున్న ఆందోళన ఫలితంగా మొన్నటి చలిటి మంత్రులు చెవులలోకి బంజరు సమస్యను ఎక్కించగలిగాం. కొంచెంగా తల కెక్కేటట్లు చెయ్యగలిగాం. ప్రభుత్వం బంజరు భూములు సమస్యను పరిష్కరించుతామని చెప్పేటట్లు చేయగలిగాం. ఇది రెండో విజయం. నూతన నిర్వాచనం మీద కూడ యిలాటి విజయాన్నే సాధించగలిగాం.

బ్రిటన్‌కు ఏటా 300 కోట్ల రూపాయల తరలింపు

మనదేశంలో కోట్లకొలది బ్రిటిషు పెట్టుబడులు అమ్మాయి. ఈ పెట్టుబడులు ఏటా వాటిపై యేటా మనదేశాన్నుండి సుమారు 300 కోట్లు తరలించుకు పోతున్నారని మేము నుండి తరలించుకు పోతున్నారని మేము కాదు నెహ్రూ ఆర్థిక మంత్రి దేశముఖ్ చెబుతున్నాడు. కాంగ్రెసు ప్రభుత్వం ప్రతిచిన్న అయుధానికి బ్రిటిషు వారిపై ఆధారపడుతున్నది. కమ్యూనిస్టుపార్టీ కోట్లకొలది జనం తరలివచ్చిన సభలలో దోపుకుంటున్న బ్రిటిషు పెట్టుబడులను స్వాధీనం చేసుకోవలసి వస్తుందని హెచ్చరిస్తున్నది.

నెహ్రూ ప్రభుత్వం శాంతి శాంతి అంటే తన్ను బలహీనపరచుతున్నది. కడుపుకాలుతుంటే శాంతి ఎక్కడుంది? నెహ్రూ ప్రభుత్వం శాంతిని వాంఛించే ప్రభుత్వమైతే ముందు కడుపు మంటను చల్లార్చవలసి వుంది. అమెరికానుండి శాంతికి ప్రమాదంలేదని ఎవరు చెప్పడంలేదు. ఈ ప్రమాదాన్ని మనమూ పాకిస్తాన్ ప్రజలూ కలసి ఎదుర్కోవాల్సిందే. ప్రపంచశాంతిజూపి నెహ్రూ ప్రభుత్వం కడుపుమంటను చల్లార్చలేదు.

సభలో నాగిరెడ్డిగారికి తేలప్రోలు గామస్థులు "విశాలాంధ్ర" నిధికి 1116 రూపాయలు యిచ్చారు ఇంకొక ఏడువందల రూపాయలు వాగ్దానాలు వసూలు కావలసివున్నవి. నిన్న సాయంత్రం శ్రీ నాగిరెడ్డిగారిని అంపాపురం గ్రామస్థులు కలుసుకొని "విశాలాంధ్ర"పత్రిక నిధికి 200 రూపాయలిచ్చారు.

సభలో పార్లమెంటు సభ్యుడు శ్రీ మనకా బుచ్చిశెట్టయ్య, శాసనసభ్యుడు కాట్రు కృష్ణ రాజగోపాలరావుగార్లు కూడా ప్రసంగించారు.

ప్రసంగాల అంతరం "రాజధాని రగడ" అనే విభిన్నాంశాన్ని తేలప్రోలు నాట్యమండలివారు ప్రదర్శించారు. ఆ తరువాత జనమంతకథకూడా చెప్పబడింది.

బెర్లిన్‌లో విదేశాంగ మంత్రుల సభపై డల్లెస్ వ్యాఖ్య

గతంలో విఫలతకు సోవియటు పై నింద

వాషింగ్టన్, జనవరి 19

బెర్లిన్‌లో జరిగే జాల్టు అగ్రరాజ్య విదేశాంగ మంత్రుల సమావేశం మూడు వారాలలో ముగియవచ్చునని అమెరికా విదేశాంగ మంత్రి డల్లెస్ నేను తెలియజేశాడు.

రెండురోజుల్లో బెర్లిన్‌కు ప్రయాణమవుతున్న డల్లెస్ పత్రికా విలేఖరులతో ప్రసంగించుతూ ఇలా అన్నాడు:

"సోవియటు నాయకులు ఇదివరలో బలిసేనిర్మాణాత్మకంకాని ఎత్తుగడలు, జాప్యంచేసే ఎత్తుగడలు అవలంబించితే బెర్లిన్ సమావేశం విఫలమవుతుంది."

బెర్లిన్ సభనుండి ఎప్పుడుతిరిగి వస్తారని ప్రశ్నించగా ఆ సభ మూడువారాలకు పట్టవచ్చునని డల్లెస్ తెలియజేశాడు.

మార్చి 1 వ తేదీన కరాచీలోనే జరగబోయే సీటో అంతరమంత్రా రాష్ట్రాల సభకు తాను హాజరు కావాలని అనుకొంటున్నానని డల్లెస్ చెప్పాడు. నడబీ పాయింటుమీద ఆధారపడి తాను ఈ సభలకు విలువనిస్తున్నానని డల్లెస్ అన్నాడు.

విదేశాంగమంత్రులు 1949 లో సమావేశమయ్యారనీ, దాదాపు ఐదేండ్ల పిమ్మట ఇప్పుడు తిరిగి ఈ సమావేశం జరుగుతున్నదనీ, సోవియటు విధానాలలోను, ఎత్తుగడలలోను మార్పు వచ్చిందో లేదో చూడవలసి యుంటుందనీ డల్లెస్ అన్నాడు.

"గతంలో సోవియట్ నాయకులు నిర్మాణాత్మక ఫలితాల కోసం కృషి చేయలేదు. పశ్చిమ దేశాలను విభజించి బలహీన పరచాలని ఎంచారు. జర్మనీ పట్ల ఫ్రెంచి వారికి భయాన్ని రేకెత్తించారు. ఘాన్సుకు వ్యతిరేకంగా జర్మనీలో ద్వేషం రగుల్కొల్పారు. సామ్రాజ్యవాద పైనిరదేశం అనుకూలమని చెప్పి తప్పించుకోవాలని చూశారు. ఇదంతా సోవియటు నాయకులు నిర్మాణాత్మక ధోరణిలో చర్చించితే ఇతరపక్షాలు నుండి కూడా తగు సహకారం లభించుతుంది. అప్పుడు చేయవలసిన పని చాలా వుంటుంది. అప్పుడు ఈ సభకు చాలా చారిత్రక ప్రాముఖ్యత వుంటుంది."

కాంగ్రెసు కార్యదర్శులు కల్యాణి కాంగ్రెసు మహాసభ సందర్భంలో తమ వార్షిక నివేదికను ప్రచురించారు.

♦ ♦ ♦

ఆంధ్ర క్రైస్తవోద్యమం విశాఖ పట్టణంలో తాత్కాలికంగా మాత్రమే నెలకొల్పడానికి మంత్రివర్గం నిశ్చయించిందని తెన్నేటి నిర్వాచనంగారు బంగళాలో మాట్లాడుతూ చెప్పారు.

విశాలాంధ్రరాష్ట్ర నిర్మాణం

తక్షణం జరిగితీరాలని ఆంధ్ర మహాసభ సదస్సు తీర్మానం

మానుకోట, జనవరి 16

మానుకోట తాలూకా రాజోలు గ్రామంలో తాలూకా ఆంధ్ర మహాసభ సదస్సు జరిగింది. దాదాపు 270 మంది ప్రతినిధులు తాలూకా నాలుగు మూలలనుంచీ సభకు వచ్చారు. సభకు శ్రీ బాసు వెంకయ్య అధ్యక్షత వహించారు.

నిజాము గద్దె దింపాలనీ, విశాలాంధ్రను నిర్మించాలనీ కోరుతూ సభలో తీర్మానం చేశారు. రాజకీయ ఖైదీలను విడుదల చేయాలని, శ్రీ తీగల సత్యనారాయణ, హంపిరాల కొమిరెల్లి హనుమంతు, గొడుగు అచ్చయ్య వగైరా రాజకీయ ఖైదీలను తక్షణం విడుదల చేయాలని సభవారు తీర్మానం చేశారు

సాయంకాలం తాలూకా కార్యవర్గం శ్రీ కొండపల్లి గోపాలరావుగారి అధ్యక్షులుగా ఎన్నుకోబడింది.

సిటీ మునిసిపల్ కార్మికులకు ఇండ్లు

గ్రాంట్లు, అప్పుల క్రింద మూడు లక్షల కేటాయింపు

హైదరాబాదు, జనవరి 20

హైదరాబాదు ప్రభుత్వం పౌరుల గృహనిర్మాణ పథకాలకుగాను మూడు లక్షలరూపాయల పెట్టుబడి కేటాయించింది. ఇవే, మునిసిపల్ కార్మికులకు ఉద్దేశింపబడినవి. కార్మిక గృహ నిర్మాణ పథకాలపై ఇవి కొనసాగిస్తాయి.

స్థానిక స్వపరిపాలన మంత్రి శ్రీ ఆనందరావుగారు పై విషయం చెప్పుతూ ఇంకా ఇలా అన్నారు:

కార్మికుల కోసం గృహ నిర్మాణ పథకాలు అమలు పరుస్తామని మూడుసార్లు చెప్పి సిటీ మునిసిపాలిటీలు అందుకోయ్యే ఖర్చులో నూటికి యాభైపాళ్ళు భరిస్తాం. తక్కిన యాభైపాళ్ళు అప్పులు, ఇరవై అయిదుపాళ్ళు గ్రాంటులుగా, ఇరవై అయిదుపాళ్ళు అప్పుగా ఇవ్వబడుతుంది. ఈ విధంగా ఇచ్చేఅప్పులు పడ్డీలేయ. తేలిక వాయిదాలపై పది సంవత్సరాలలో తీర్చుకోవచ్చు. ఇప్పుడు కేటాయించబడిన మొత్తం నుండి ఇట్టి అవకాశం కలిగించబడుతుంది.

బీడీపనివారి సంఘ కార్యవర్గం

ఎర్రజెండా ప్రతినిధుల ఎన్నిక

మరంగలు, జనవరి 18

నేటి సాయంకాలం మరంగలు బీడీ, చుట్టల పనివారి యూనియన్ ఎన్నికలు జరిగాయి ఉపాధ్యక్ష, కార్యదర్శి, సహాయ కార్యదర్శి స్థానాలకు గాజులిరమణూర్తి, ఎన్. రాజారావాణ, ఎమ్ వీరయ్యగార్లు ఎన్నుకోబడ్డారు.

5 నెలల క్రితం ప్రజాసోషలిస్టు పార్టీకి చెందిన శ్రీ ఆడబాల సత్యనారాయణగారు అధ్యక్షులయినప్పుడే, ఎన్నికలు లేకుండా తమవారితో కార్యవర్గాన్ని నామినేట్ చేయాలని కొన్నారు. కాని కార్మికుల ఆందోళన ఫలితంగా ఆయన ఎత్తుకు పాగలేదు.

కావలి తాలూకాలో పార్లమెంటు సభ్యుల పర్యటన

కావలి, జనవరి 18

నెల్లూరు ఉత్తర పార్లమెంటు సభ్యులు శ్రీ యం. రామానాయుడు, శ్రీ పి. వి. రాఘవయ్యగార్లు ఈనెల 16, 16 తేదీలలో కావలి తాలూకా తూర్పు గ్రామములలో పర్యటించారు. ఆయా గ్రామములోని హరిజన పేటలను, పేదలు ఆక్రమించుకొన్న బంజరు భూములను దర్శించారు. ప్రతి గ్రామములోను ప్రజానీకం వారికి స్వాగతమిచ్చారు.

వారు ఈ సందర్భంలో జరిగిన తాళ్ళపాలెం, మూగమూరు బహిరంగ సభలలో ఉపన్యసించారు. తాళ్ళపాలెం సభకు శ్రీ అల్లంపాటి రామచంద్రారెడ్డి, మూగమూరు సభకు శ్రీ పి. వి. సుబ్బారావుగార్లు అధ్యక్షత వహించారు.

వినుకొండ, జనవరి 17

వినుకొండ తాలూకా పెదకంజర్ల, పిచ్చికల పాలెం, ఉప్పరపాలెం, కరం రాజుపల్లె, పిట్టరి బండ, కొత్తపాలెం, బ్రాహ్మణపల్లె గ్రామాలలో కతవారు బహిరంగ సభలు జరిగినవి. కొలాగానే బాగ, కంసు కుంట్ల-ర్తగా, రాచీలు శేష్ఠం కూడ శ్రీ చౌదరి గారు పాల్గొని కార్మికుల వక్తలు ప్రసంగించారు. ఓమ్మట శ్రీ చౌదరిగారిని కూడ కలవడమండ పద్యాలను శ్రీ వెలమర్తి వెంకట సుబ్బారావుగారు సభకు వివరించారు.

పల్నాడు, వినుకొండ తాలూకాల్లో దుస్థితి

తక్కావి అప్పుల వసూళ్ళు నాయిదా వేయాలని విజ్ఞప్తి

గుంటూరు, జనవరి 20

గుంటూరుజిల్లా రైతుసంఘ కార్యదర్శి శ్రీ కొరటాల సత్యనారాయణగారు యిలా ప్రకటిస్తున్నారు.

కరువు ప్రాంతాలైన రాయలసీమ నెల్లూరు జిల్లాలలోని పెట్టి తాలూకాలలో తక్కావి బకాయిల వసూళ్ల సమస్యను నిలుపుదల చేయడం వివరణను ఆలోచించడానికి ఆ జిల్లా కలెక్టర్ల సమావేశం మంత్రి కోట

గ్రామసీమలలో క్రీడా ఉద్యమవ్యాప్తి

సంక్రాంతి యువజనోత్సవాలలో సర్వత్రా పెల్లుబికిన నూతనోత్సాహం

యావదాంధ్రలోను యువజన సంఘాల ఆదర్శకృషి

విజయవాడ, జనవరి 20

యావదాంధ్ర దేశంలోను ఎన్నడూ లేని విధంగా యువకులు కదిలారు. సంక్రాంతికి ఆటల, వైజ్ఞానిక పోటీలు జరిపి గ్రామాలలో నూతన సాంప్రదాయాలు నెలకొల్పారు.

రాజంపేట తాలూకా సంక్రాంతి యువజనోత్సవాలు పొత్తపిలో 13, 14 తేదీలలో బహుశోభనుకగా జరిగాయి. ఆటల పోటీలు, చెడుగుడు, పాటలు, వైజ్ఞానిక ప్రదర్శనాలు, చిత్ర విచిత్ర వేషాలు, ముగ్గుల పోటీలు ఏర్పాటు చేయబడ్డాయి. యువజనోత్సవాలకై పోటీలలో పాల్గొని విజయం గాంచిన వారికి బహుమతులు పంచి పెట్టేందుకై నిరాశాలు రు. 100 వసూలు చెయ్యబడ్డాయి. కొండకట్ట, మెడల్సు, యితర వస్తువులు అడబ్బులో తెచ్చి యిచ్చేందుకు యువజన సంఘం నిర్ణయించింది.

సంక్రాంతి పండుగ పిగ్గరకు పట్టే కొద్దీ పోటీల ఏర్పాట్లు చురుకుగా జరిగాయి. చెడుగుడు కోర్టు, ఊరు అలంకరణ, గ్రామ పరిశుభ్రత చేయబడినవి. పండుగ మొదటిరోజున తెల్ల వారేసరికి ప్రతి యింటి ఎదుట రకరకాల ముగ్గులు, 'ఆంధ్రాంధ్ర' కావాలి, 'జై ఆంధ్ర' 'యువజన సంఘాలు వర్ధిల్లాలి' మొదలైన ముగ్గులు వేయబడ్డాయి. పోటీలలో పాల్గొనేందుకు పుల్లంపేట, కాశర్లవారిపల్లె, పల్లంపాడు, యారాజుపల్లె, కొలిచిన్నాయి గారి పల్లె, తరాసురుపేట, శింగారెడ్డిపల్లె, బలిజపల్లె, కుందాసెల్లూరు, ఊరుటూరు మొ॥ గ్రామాల యువజన సంఘాలు పాల్గొన్నాయి. దూరప్రాంతాలయిన పుల్లంపేట, కాశర్లవారిపల్లె యువజన సంఘాలు కాలినడకనే గ్రామగ్రామానా ప్రచారం చేసుకొంటూ, నినాదాలిస్తూ పొత్తపి చేరుకున్నాయి. వచ్చిన దాదాపు 100మంది యువకులను ఉచితరీతిని పొత్తపియువజనసంఘం, రైతుసంఘాలు సత్కరించి ఆతిథ్యమిచ్చారు.

ఆటలు పూర్తియైన తరువాత 2 వేల మందితో జరిగిన బహిరంగసభలో పలువురు వక్తలు యువజన సంఘ కర్తవ్యాల గురించి మాట్లాడారు.

ఇదే విధంగా కాశర్లవారిపాలెంలో స్థానికంగా యువజనోత్సవాలు జరిగాయి.

యారాజుపల్లె

సంక్రాతికి యారాజుపల్లె, పల్లంపాడు, కొలిచిన్నాయిగారిపల్లె యువజనసంఘాలు కలసి మధ్యాహ్నం నుండి తప్పెట్లు, కర్రేపట్టు, పులి అడుగులతోటి గొప్ప ఊరేగింపు చేసారు. రాత్రికి యారాజుపల్లెలో పెద్ద బహిరంగసభ జరుపబడింది. సభలో విద్యార్థి నాయకులు శ్రీ సిద్దారెడ్డి, యువజనసంఘం నాయకులు శ్రీ పుల్లం సుబ్బారెడ్డి, శ్రీ ఎ. సుబ్బయ్యగార్లు యువజన కర్తవ్యాలను గూర్చి ఉపన్యసించారు.

బెస్తరపల్లి

కళ్యాణదుర్గం తాలూకా బెస్తరపల్లిలో జరిగిన ఆటల పోటీలలో 60 మంది యువకులు పాల్గొన్నారు. తరువాత ఊరేగింపుసభ జరిగింది. ఆటలలో గెల్చినవారికి బహుమతులు పంచబడినవి.

ఓబులంపల్లె

కర్నూలుజిల్లా శివవెళ్ళి తాలూకా ఓబులంపల్లె గ్రామంలో చెడుగుడు మొదలైన ఆటల పోటీలు జరుపబడినవి తరువాత జరిగిన బహిరంగ సభలో పలువురు ప్రసంగించారు. పరమేశ్వరులు దళం వారు కష్టజీవి బుర్రకథ చెప్పారు.

రామాపురం

కోవూరు తాలూకా రామాపురం గ్రామ యువజన సంఘం ఆధ్వర్యాన ఆటలపోటీలు అదృష్టవశాత్తు జరిగాయి. గ్రామ ప్రజలు ఆటలు చూచి ఎంతో ఆనందించారు. 'మాదు కోడి పందాలకన్నా ఈఆటలే బాగున్నాయి' అని ఒక రైతు అన్నాడు.

దామరమడుగు

నెల్లూరుజిల్లా దామరమడుగు యువజనసంఘాధ్వర్యాన జరిగిన ఆటల పోటీలలో 6 చెడుగుడుటీములు పాల్గొన్నాయి. బాలురకుగూడా ఆటల పోటీలు జరిగాయి. తరువాత జరిగిన సభలో ఇటీవలే వైజాగ్ వర్క్‌షాపు చేసి వచ్చిన హాస్యనటుడు శ్రీ డాక్టర్ వైద్యుల చంద్రశేఖరంగారు తమ అనుభవాల గురించి ముచ్చటించారు.

కరవది

ఒంగోలు తాలూకా కరవది గ్రామ యువజన సంఘాధ్వర్యాన సంక్రాంతికి ఆటలు, రాత్రిబహిరంగసభ జరిగాయి. సభలో శ్రీ పి. వి. రాఘవయ్య పార్లమెంటు సభ్యులు శ్రీ నాగాదాస్ గార్లు కాసేపు సభ్యులు శ్రీ మాదాల నారాయణస్వామిగార్లు ప్రసంగించారు సభకు 1500 మంది వచ్చారు.

వెల్లటూరు

గుంటూరుజిల్లా వెల్లటూరులో మోటూరు రామారావు మెమోరియల్ ఆటలపోటీలలో 8 చెడుగుడు టీములు పాల్గొన్నాయి. తరువాత జరిగిన బహిరంగసభలో శ్రీ పమిడిముక్కల లక్ష్మణరావుగారు మాట్లాడారు.

విజయవాడ తాలూకా

విజయవాడ పట్టణ యువజనసంఘ ఆధ్వర్యాన సూర్యారావుపేటలో యువజనోత్సవాలు జయప్రదంగా జరిగాయి. వైజ్ఞానికప్రదర్శనలు జరిగాయి.

పోరంకి

పోరంకిలో యువకుల టీములు 10, బాలుర టీములు 5 పాల్గొన్నాయి. జిల్లా యువజన సంఘ కార్యదర్శి బహుమతులు పంచారు.

తోట్లవల్లూరు

తోట్లవల్లూరులో జరిగిన పోటీలలో 18 చెడుగుడు టీములు పాల్గొన్నాయి. స్థానిక హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ వి. సూర్యప్రకాశరావుగారు బహుమతులు పంచారు. 12 సంవత్సరాలుగ ఈ ఆటల కార్యక్రమం సాగించబడుతున్నది.

పెనమలూరు

పెనమలూరులో జరిగిన ఆటల పోటీలలో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తరువాత జరిగిన బహిరంగసభలో స్థానిక యువజన సంఘాధ్యక్షులు కీలారు బసవయ్యచౌదరి గారు, జిల్లా కమ్యూనిస్టు గారాయకులు శ్రీ కొండపల్లి సీతారామయ్యగార్లు యువకుల కర్తవ్యాల గురించి ప్రసంగించారు. 2 వేలమంది ఆటలను చూడటానికి వచ్చారు. సభానంతరం వైజ్ఞానిక ప్రదర్శనలు జరిగాయి.

ఈలప్రోలు

విజయవాడ తాలూకా ఈలప్రోలు, పైడూరుపాడు, రాయనపాడు, కొండపల్లి మొదలగు గ్రామాలనుండి 7 చెడుగుడు టీములు వచ్చి ఆటల పోటీలలో పాల్గొన్నాయి. తరువాత జరిగిన బహిరంగసభలో పలువురు ప్రసంగించారు. తరువాత జరిగిన సభలో శ్రీ ఖండవల్లి కృష్ణారావుగారు, పార్లమెంటు సభ్యులు శ్రీ కాశాటి మోహనరావు ప్రభృతులు యువకుల కర్తవ్యాల గురించి మాట్లాడారు.

చింతపర్రు

నర్సాపురం తాలూకా చింతపర్రులో 100 మంది యువకులు ఆటలపోటీలలో పాల్గొన్నారు. "వర్కుటాంగి టింగి", కార్మికశక్తి అనే నాటికలు ప్రదర్శించారు.

యలపర్రు

జాతీయ యువజన సంఘాధ్వర్యాన జరిగిన ఆటలపోటీలలో నాల్గు చెడుగుడు టీములు ఇతర ఆటలలో 40మంది యువకులు పాల్గొన్నారు.

దిగమర్రు

దిగమర్రులో 40 మంది యువకులు ఆటలలో పాల్గొన్నారు. గత 10 సంవత్సరాలుగా ఈ ఆటల సాంప్రదాయం కొనసాగించబడుతున్నది. ప్రజలు దీనికి యువకులను అభినందించుతున్నారు.

మొగల్తూరు

మొగల్తూరు గ్రామంలో జరిగిన ఆటలపోటీలలో పందలాది పాల్గొన్నారు. తరువాత జరిగిన బహిరంగసభకు 2 వేల మంది వచ్చారు. కాసేపు సభ్యులభూపతిరాజు లక్ష్మీనరసరాజు గారు ప్రసంగించారు.

కొడమంచిలి

కొడమంచిలిలో జరిగిన ఆట వైజ్ఞానిక పోటీలు గ్రామంలో ఎంతో మార్పు తీసుకొనివచ్చాయి. ప్రతి సంవత్సరం ఇదేవిధంగా ఆటలు జరుపవలసినదని అందుకు తగు ఆర్థిక సహాయం చేస్తామని పెద్దలు వాగ్దానం చేశారు.

నాటికల పోటీలు, పాటలు, ఉపన్యాసపోటీలు కూడా జరిగాయి. పెందుకోజు. ఉదయం బ్యాండు వాయిద్యంతోను, యువజన నినాదాలతోను, ఊరంతా ఊరేగింపు కార్యక్రమం నిర్మించబడిన పొట్టి శ్రీరాములు స్టేడియానికి వచ్చారు. గ్రామ పంచాయితీ బోర్డు అధ్యక్షులు శ్రీ సెక్కంటి రామదాసుగారు యువజన జండా ప్రతిష్ఠించారు. యువకులు జండావందనం చేసి కవాతు నడకతో అట్టహాసం చేశారు. పందలాది ప్రజలు ఆటలు చూడటానికి వచ్చారు. సభకు 5వేల మందివచ్చారు.

భీమవరం తాలూకా

భీమవరంతాలూకాలో అంచనాలను మించి యువకులు ఈ ఆటలపోటీల కార్యక్రమంలో పాల్గొన్నారు. భీమవరం, పాలకోడేరు, పేడ, కృష్ణంకృష్ణం, వీరవాసరం, రాయకుదురు, నాదూరు, శేరిపోతుల, కోరుకొల్లు, కొండోపాడు, యడగడి, పిలుకురు, పెదకాపవరం, సిద్ధాపురం, చెరుకుమిల్లి, బక్కరం మొదలైన కేంద్రాలలో సుమారు 2000 మంది యువకులుపాల్గొన్నారు. 35 శేషమంది ప్రేక్షకులు వచ్చారు. మొత్తం 10 కేంద్రాలలో వైజ్ఞానిక ప్రదర్శనలు జరిగాయి.

గతంలో ప్రతిసంవత్సరం సంక్రాంతి పండుగ సమీపించకొలదీ కోళ్ళను మేపుట, పేకాటలు మొదలైన వాటికి పరుగెత్తుటంలో నిమగ్నమయే వారూ మరి యువకులు గ్రామ గ్రామాన సంక్రాంతి యువజనోత్సవాలను నిలిపివేయడం చూచిన కరపత్రాలను పంచిపెట్టుటలోను, వాల్‌పోస్టర్లు, బోర్డులు వ్రాయుటలోను నిమగ్నులై "సంక్రాంతికి పెరుగులు పెట్టండి" "సంక్రాంతి కార్యక్రమాన్ని జయప్రదం చేయండి" అనే నినాదాలతో బ్రహ్మాండమైన ప్రచారంచేస్తూ, పల్లెలకెంటికీ వెళ్ళి ఆటల పోటీలలోను, వైజ్ఞానిక ప్రదర్శనలలోను ఎవరికి వారు పాల్గొనుటకు ఉత్సాహం ప్రదర్శించారు.

ఆకుతోరణ జరిగిన బహిరంగ సభలో ఆటగాండ్రకు కళాకారులకు బహుమతులు పంచి పెట్టారు. ఈ సాంప్రదాయానికి తాలూకాలోని ప్రజలందరు యువజనసంఘాన్ని అభినందించుతున్నారు.

తణుకు తాలూకా

పెనుగొండ

తణుకు తాలూకా పెనుగొండలో 15 చెడుగుడు టీములు ఇతరపోటీలలో 150 మంది యువకులు పాల్గొన్నారు. తరువాత జరిగిన బహిరంగ సభలో వైజ్ఞానిక ప్రదర్శనలు జరిగాయి. స్థానిక హైస్కూలు హెడ్మాస్టరు అధ్యక్షత వహించగా యువకులు ఆదర్శాన్ని కొనియాడారు.

పెనుమంట్ర

పెనుమంట్రలో 8 చెడుగుడు యువకుల, టీములు 8 బాలురటీములు ఇతర పోటీలలో 130 మంది పాల్గొన్నారు.

మార్టేరు

మార్టేరులో ఎన్నడూలేని విధంగా యువకులు కదిలారు. 16 చెడుగుడు టీములు, 6 టీములు కాడులాగుటలో, ఇతర పోటీలలో 250 మంది యువకులు పాల్గొన్నారు. స్థానికంగా కోడి పందాలు జరుపువారు ఈ ఆటలను చెడగొట్టుటకు ఎంత ప్రయత్నించినా యువకులు దీక్షతో కార్యక్రమం జరిపారు. జిల్లాయువజనసంఘ కార్యదర్శి ఇళ్ళకడకువచ్చి బహిరంగ సభలో పాల్గొన్నారు.

అత్తిలి

రెండు గ్రామాలనుండి 4 చెడుగుడు టీములు, ఇతర పోటీలలో అనేకమంది యువకులు పాల్గొన్నారు.

మల్లేశ్వరం, దుశ్శ, తూర్పుపిప్పుర్రు, వేలివెన్ను, భట్లపూడులలో సెంటర్లలో ఆటల పోటీలు జయప్రదంగా జరిగాయి.

మొత్తం తణుకు తాలూకాలో 30 గ్రామాలలో 60 చెడుగుడు టీములు, 20 బ్యాటిమింటన్ టీములు ఇతర పోటీలలో వందలాదియువకులు పాల్గొన్నారు. మొత్తం 20 వేలమంది ఆటలను వీక్షించారు.

తాడేపల్లిగూడెం తాలూకా

దర్శిపర్రు

తాడేపల్లిగూడెం తాలూకా దర్శిపర్రలో సంక్రాంతికి జరిగిన ఆటల పోటీలలో గ్రామంలోని బాలబాలికలు దరు పాల్గొన్నారు. తరువాత జరిగిన బహిరంగసభలో ఇటువంటి కార్యక్రమాలద్వారా జూదాలు, కోడిపందాలు మొదలైనవి తగ్గుముఖంపట్టు పలువురు వక్తలు వ్యక్తపరచారు. తరువాత విద్యార్థులు పరిత్రాణ నాటకం ప్రదర్శించారు.

ప్రకాశరావుపాలెం

ప్రకాశరావు పాలెంలో జరిగిన ఆటలపోటీలలో పోతవరం, చోడవరం, ప్రకాశరావుపాలెములనుండి వచ్చిన యువకులు పాల్గొన్నారు. బాలసంఘం వారు జీతగాడు, ఎం. ఎల్. ఎ. అను నాటికలు ప్రదర్శించారు.

రావర్ల

రావర్లలో కాజేపల్లిగూడెం తాలూకా అంగుపురం ఫిర్కాఆటలపోటీలలో 6 గ్రామాలనుండి 9 చెడుగుడు టీములు 6 బ్యాటిమింటన్ టీములు పాల్గొన్నాయి. ఈ గ్రామంలో ఆటల పోటీలు జరుగుటం ఇదే ప్రథమం. కోడి పందాలు అంటే పరవాగా ఉన్న కొద్దిమంది ఈ ఆటలను చేపట్ట జేశారు. కాని ప్రారంభించిన తర్వాత తాము కూడా ఉత్సాహంతో పాల్గొన్నారు.

కొవ్వూరు

కొవ్వూరు పట్టణంలో తొలిసారిగా యువకులు కదిలారు. దురుబవాట్లనుండి యువకులు శారీరక వైజ్ఞానిక కార్యక్రమాలవైపు మళ్లించటంలో యువజన సంఘం జయం పొందింది. యువకుల టీములు 10, బాలుర టీములు 5 చెడుగుడు పోటీలలో పాల్గొన్నాయి. మొత్తం 140 మంది యువకులు పాల్గొన్నారు. ఈ పోటీలను చూడటానికి మొత్తం 4 వేలమంది ప్రజలు వచ్చారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో స్థానిక ప్రముఖులందరు పాల్గొని యువకులు ఈ నూతన సాంప్రదాయం తీసుకొని వచ్చినందుకు అభినందించారు.

పోలవరం

పశ్చిమగోదావరిజిల్లా పోలవరంలో సంక్రాంతి ఆటలపోటీలు ఉత్సాహంగా జరిగాయి. విద్యార్థులు, యువకులు అపేక్షమంది పాల్గొన్నారు. తరువాత జరిగిన సభలో విశిష్ట కేసులు ప్రదర్శించారు.

అమలాపురం తాలూకా

అమలాపురం తాలూకా యువజన సంఘం ఆటలపోటీలు చెయ్యేరులో జరిగాయి. 10 చెడుగుడు టీములు, 8 బేడ్‌మింటన్ టీములు పాల్గొన్నాయి. మొత్తం 500 మంది యువకులు పాల్గొన్నారు.

యస్. కొత్తపల్లిలో స్థానికంగా ఆటల పోటీలు జరిగాయి. రాత్రి బహిరంగసభ జరిగింది.

సామర్లకోట

సామర్లకోట పట్టణ యువజన సంఘాధ్వర్యాన సంక్రాంతికి కోడి రామమూర్తి వర్ధంతి, యువజనోత్సవాలు జరిగాయి. ఆటల పోటీలు, వైజ్ఞానిక కార్యక్రమాలు పెద్దఎత్తున జరిగాయి. పేరుపురుగులు, ఇదీలోళం, ఆదర్శజీవి అను నాటికలు ప్రదర్శించారు. రామమూర్తి వర్ధంతి రోజున జరిగిన బహిరంగసభలో పేలపురు ప్రముఖులు ప్రసంగించారు. రవీంద్ర దళం వారు అమరజీవి బుర్రకథ చెప్పారు. 8 మంది జట్టీలు ఈ సందర్భంలో మల్లయుద్ధ ప్రావీణ్యతను ప్రదర్శించారు.

పోలీసుల దురంతం

కవిటంలో

కవిటం, జనవరి 15

నర్సాపురం తాలూకా కవిటం గ్రామంలో కోడి పందాలు, జూదాలు ఆడుతున్నారనే కారణంతో 14 వ తేదీన ఆచంట, పాలకొల్లు స్టేషన్లనుండి లారీలపై పోలీసులు వచ్చి దాడి జరిపారు. ఈ దాడిలో జనసమీకరణ పంపిణీ పెట్టారు. ఈ సాంప్రదాయానికి తాలూకాలోని ప్రజలందరు యువజనసంఘాన్ని అభినందించుతున్నారు.

రేడియో

జనవరి 23 శనివారం

విజయవాడ (357.1 మీటర్లలో)

ఉదయము: 6.55 స్వాగతము; 7.0 (తె. వా.); 7.15 పద్రాగు పలె, 8.0 (ఆం. వా.); 8.15 త్యాగరాజు ఉత్సవము; మధ్యాహ్నము. 1.0 పద్రాగు పలె; 1.40 (హిం. వా.); 1.50 (తె. వా.); 4.0 పనితా వాణి, సాంఘ - కుటుంబఖర్చు నూతరూపాయల ఆదాయంలో ప్రకరంగం, ఎస్. బాలార్క వర్షేశ్వర; సాయం ప్రసా 5.30 త్యాగరాజ ఉత్సవము; 6.0 ఉత్తరాంధ్రలోని ప్రోతల ఉత్తరాలకు జవాబులు; 6.15 స్థానిక ప్రకటనలు, వాతావరణము; 6.20 మైసూర్ టి పాడాయ్యా: వయొలిన్, 6.30 గ్రామస్థుల కార్యక్రమము; 7.0 (తె. వా.); 7.15 గ్రామస్థుల కార్యక్రమము, 7.30 కబ్బలత; 8.0 త్యాగరాజ ఉత్సవము; 9.0 (ఆం. వా.); 9.15 త్యాగరాజ ఉత్సవము; 9.30 నేషనల్ ప్రోగ్రామ్ 11.0 మూసివేత.

మద్రాసు (వి) (270.8 మీటర్లలో)

ఉదయము: 6.55 స్వాగతము; 7.0 (తె. వా.); 7.15 వాతావరణ సూచన, ఉదయగానము; 7.30 బాలానందం; 8.0 (ఆం. వా.): మధ్యాహ్నం: 1.0 గీతమాలిక; 1.30 (ఆం వా), 1.40 గీతమంజరి; 1.50 (తె. వా); 2.0 వీణ; 4.0 పిల్లలకు; 4.30 పాశ్చాత్య సంగీతం; సాయంత్రం 5.30 మద్రాస్ కలె; 6.15 నాదస్వరం, 6.30 గ్రామస్థుల కార్యక్రమము; 7.0 (తె. వా); 7.15 గ్రామస్థుల కార్యక్రమం, 7.30 పుస్తక సమీక్ష ప్రసంగం, శ్రీరంగం శ్రీనివాసరావు; 8.0 త్యాగరాజోత్సవము; 9.0 (ఆం. వా), 9.30 నేషనల్ ప్రోగ్రామ్; 11.0 మూసివేత

హైద్రాబాద్ (411.0 మీటర్లలో)

ఉదయము: 6.55 సుప్రభాత్; 7.0 (తె. వా); 7.15 వయొలిన్; 7.45 గాత్ర సంగీతము; 8.0 (ఆం. వా); 8.15 (హిం. వా); 8.30 గాత్రసంగీతం; మధ్యాహ్నం: 12.30 రాగ్‌రాగిణి; 12.50 (సు. వా); 1.0 వి మలయప్పన్ 1.30 ప్రబోధ గీతావళి; 1.40 వీణ; 1.50 (తె. వా); సాయంత్రం: 5.30 డి. రత్నమాలా; 6.0 కన్నడమున కార్యక్రమం; 6.30 ఘంటసాల వెంకటేశ్వరరావు; 6.40 స్థానిక ప్రకటనలు; 6.45 గ్రామసీమ; 7.0 (తె. వా); 7.15 గ్రామసీమ; 7.45 (ఆ. వా);

వారంవారం విజ్ఞానరహితంగానూ, దురుసుగానూ ప్రవర్తించారు కోడి పందెగాళ్ళను, జూదరులను పట్టుకొనుటకు బయలు ఇతర వేడుకలు చూడటానికి వచ్చిన అనేకమంది అమాయకులపైబడి కొట్టారు. పశోడీలు వందుకొనే ఒక పోలవరం దుకాణదారునిపై కేడి నూనెతో ఉన్న బూర్లు మూసుకుపోర్లించారు.

కేరస్తులను పట్టుకొనుటకు బయలు తీర్థానికి వచ్చిన ప్రజలందరిని ఈ విధంగా హింసించి పోలీసులు దురంతాలన్ని ప్రజలు నిరసించుతున్నారు.

పోలీసులు ఈ సందర్భంలో 37 కోడిపుంజులను, రు 800 లు పట్టుకొనినట్లు తెల్పారు. 30 మందిని అరెస్టుచేసి ఆ తర్వాత కొంతమందిని జామీనుపై విడుదల చేశారు. (వి. వి)

సభలు సమావేశాలు

తెనాలి తాలూకా, పంచాయతీ గ్రామోద్యోగుల (గుమస్తాలు, బిల్లు-కలెక్టర్లు, లైబ్రేరియన్లు, జవానులు తదితరులు) ప్రథమ సమావేశం తెనాలిలో యస్. జి. ఓ. క్లబ్‌లో ఈనెల 24 వ తేదీ సాయంత్రం 3 గంటలకు జరుగుతుంది.

♦ ♦ ♦

అమలాపురంతాలూకా ప్రాథమికోపాధ్యాయుల పెడరేషన్ కార్యవర్గ సభ్యులు, కౌన్సిలర్లు, సెంటరు కార్యదర్శుల సమావేశం ఈ నెల 24 వ తేదీ పగలు 11 గంటలకు అమలాపురం శ్రీనివాస టెయిలెడ్ ఎలిమెంటరీ స్కూలులో జరుగుతుంది.

బంజర్లు సాగుచేసే పేదప్రజలపై పెనాల్టీలు

రద్దుచేయాలని పార్లమెంటు సభ్యుల అభ్యర్థన

నెల్లూరు, జనవరి 19

బంజరుభూములు సాగుచేసుకొంటున్న పేదప్రజలపై విధించిన పెనాల్టీలను రద్దుచేయాలని కోరుతూ పార్లమెంటు సభ్యులు శ్రీ యం. నానాదాస్, శ్రీ పి. వి. రాఘవయ్యగార్లు యీ దిగువ సంయుక్త ప్రకటన చేస్తున్నారు.

బంజరుభూముల సమస్యనుగురించి విచారించడానికి ఈ సంఘం నియమించబడడం హర్షణీయం.

ఎన్నో వ్యయప్రయాసలకోర్చి ఈ బంజరు భూములు సాగుచేస్తున్న పేద రైతు - వ్యవసాయకూలీలపై అనేక ప్రాంతాలలో గతసంవత్సరం పెనాల్టీలు విధించడం జరిగింది. అనేక కాదు కొందరు భూస్వాములు, గ్రామ పెత్తందార్లు బంజర్లుపాలు పెత్తన్న పేదలను భూములనుండి తొలగించడానికి వారిపై దౌర్జన్యాలు జరుపడంకూడా జరుగుతూంది.

వైజాగపట్నం సాగుకమ్యూనిస్టులపై సమ్రాగా విచారణ జరిపి బంజరు సాగుచేస్తున్న పేద రైతు - కూలీలందరికీ పట్టాలివ్వాలనీ, పెనాల్టీలు రద్దు చేయాలనీ, ప్రముఖికాన్లు భూస్వాములు సాగుదార్లపై సాగిస్తున్న అక్రమాలను అరికట్టాలనీ కోరుతున్నాం.

పెనాల్టీలను నిషేధిస్తూ ఈ సందర్భంలో రెవెన్యూఅధికారులకు ఉత్తర్వులు జారీచేయాలని మరియు ఆంధ్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

పెలువడింది

రూన్సీ లక్ష్మీబాయి (బుర్రకథ)

రచన: లక్ష్మీకాంతమోహన్

బ్రిటిష్ సామ్రాజ్యవాదుల దురాక్రమణను, పాలనను వ్యతిరేకంగా జనబేరంలో 1857 సంవత్సరంలో జరిగిన ప్రథమ భారత స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖ పాత్ర వహించింది వీరవనిత రూన్సీ లక్ష్మీబాయి. ఆమె చరిత్రయే బుర్రకథ. 49 పేజీలు. వెల: 0-4-0

ఆంధ్రపత్రిక

విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ

—ప్రకటన రేట్లు—

పూర్తిపేజీ (లోపల)	రూ. 90-0-0
అరపేజీ (లోపల)	రూ. 50-0-0
పేజీ చివర బాక్సు	రూ. 25-0-0

—మెకానికల్ వివరాలు—

'దర్శిని' సైజు	1/8 డెమ్మీ
పేజీ చివర బాక్సు	13"×4¼"
అచ్చు పేజీ సైజు	4¼"×7"

స్టీరియోలు, మాట్రిస్‌లు అంగీకరించబడును.

పూర్తి వివరాలకు:

మేనేజరు

పోరాట మనస్తత్వం విరమించుకోవాలి

గుడివాడ మున్సిపల్ కౌన్సిల్ వినతి పత్రానికి గవర్నరు జవాబు

గుడివాడ, జనవరి 19

కృష్ణాజిల్లా వారిలో పోరాట మనస్తత్వం వుందని, దానిని విరమించుకోవడం తప్ప, అభివృద్ధికి మరోమార్గం లేదని ఆంధ్ర గవర్నరు శ్రీ త్రివేది నేడు ఇచ్చట మాట్లాడుతూతెల్పారు.

ఆంధ్ర గవర్నరు శ్రీ త్రివేది నేటి వుదయం 9 గంటలకు గుడివాడ విచ్చేసిన సందర్భంలో గుడివాడ మున్సిపల్ బిల్డింగ్సు నిర్మాణానికి శంఖుస్థాపన జేశారు.

అనంతరము శ్రీ త్రివేదీకి గుడివాడ మున్సిపల్ కౌన్సిల్ తరపున సన్మాన పత్రము సమర్పించబడినది.

రత్న సభాపతి కమిటీ రిపోర్టు పరిశీలించి, ప్రభుత్వం మున్సిపల్ చట్టాన్ని సవరించాలని, మంచినీటి సరఫరాకు, డ్రైనేజీ స్కీములకు ఆంధ్ర ప్రభుత్వ గ్రాంటులియ్యాలని అంటూంటారు. మున్సిపల్ మార్కెటు, బస్సుస్టాండు వున్న స్థలాలకు పుచితంగా పట్టాయివ్వాలని, మునిసిపాలిటీకి భవన అప్పు తెచ్చుకొనే అధికారం యివ్వాలని కోరారు. మునిసిపాలిటీ విధిచేతన్నుల ఇళ్ళపట్టికి అధికంగా పుడుతున్నల్ల ఇంకా తన్నులు పెట్టడం ప్రజలకు బాధాకరంగా వుందని విన్నవించారు.

వినతిపత్రములోని కోర్కెలకు గవర్నరు జవాబిస్తూ యిలాంటి విజ్ఞప్తులు తనకు చాలాచోట్ల నివేదించబడుతున్నాయని చెప్పారు. రత్న సభాపతి కమిటీ రిపోర్టును తన ప్రభుత్వం పరిశీలిస్తుందన్నారు.

ఆయన యింకా ఇలా అన్నారు: "మీ కృష్ణాజిల్లాలో వారికి, స్నేహితులుళ్ళతోను, పొరుగు వారితోను, ప్రభుత్వంతోను పోరాటం చేసే మనస్తత్వం వుంది. యీ ధోరణి మీరు సమస్యాచిన వినతి పత్రంలో ప్రతిబింబిస్తూనే వుంది. యీ పోరాటం విరమించటం వినా అభివృద్ధికి మరోమార్గం లేదు."

కోడూరులో పండ్లనిల్వ ఫ్యాక్టరీ

త్వరలోనే పనిప్రారంభిస్తారట

కర్నూలు, జనవరి 18

కడపజిల్లా కోడూరులో ప్రభుత్వ పండ్ల నిల్వ ఫ్యాక్టరీ ఒకటి తర్వలో ప్రారంభించబడుతుందని తెలుస్తున్నది శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు శనివారంనాడు కోడూరు సందర్శిస్తారట కూడా. రాజంపేట నియోజకవర్గశాసనసభ్యులు శ్రీ కుంచం నరసింహారావుగారు గతవారం అర్థిక, స్వపరిపాలన శాఖామంత్రులను కలుసుకొని, కోడూరు, పండ్ల నిల్వ ఫ్యాక్టరీ విషయమై చర్చించారు.

కోడూరులో పండ్లనిల్వ ఫ్యాక్టరీ నెలకొల్పడానికై పది సంవత్సరాల క్రితమే ఒక ప్రణాళిక రూపొందించబడింది, అందుకు అవసరమైన యంత్రసామగ్రి ఖరీదు జేశారుకూడ.

జాతీయ విస్తరణ ప్రణాళికలో చింతలపూడి

ఆంధ్ర ప్లానింగు మంత్రికి శాసనసభ్యుని మెమొరాండం

కర్నూలు, జనవరి 16

చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ యం. కూనేరావుగారు గతవారం ఆంధ్ర ప్లానింగు శాఖామంత్రిని కలుసుకొని ఒక మెమొరాండం సమర్పించారు. చింతలపూడి తాలూకా అంతటిని జాతీయ విస్తరణ ప్రణాళికలో చేర్చాలని, పెంటపాడు విద్యుచ్ఛక్తి సరఫరా చేయాలని, బంజరు భూములకు పట్టాలివ్వాలని, పేదలకు ఇండ్లస్థలాలు మంజూరు చేయాలని అందులో కోరారు.

పైన పేర్కొన్న సమస్యలను గురించి తప్పక ఆలోచిస్తానని, విద్యుచ్ఛక్తి సరఫరా చేసేవిషయమై పెంటపాడు ప్రత్యేకంగా పంపుతానని మంత్రి చెప్పినట్లు తెలుస్తున్నది.

అమెరికా-పాక్ సైనిక సంధి ఫలితంగా ఏర్పడే ప్రమాదం

సమైక్యతతో ప్రజలు ఎదుర్కోవాలని కాంగ్రెసు కార్యవర్గ తీర్మానం

కాంగ్రెసునగర్, జనవరి 20

పాకిస్తాన్‌కు అమెరికా సైనికసహాయం చేయడానికి సిద్ధపడటంవలన నేడు చాల ప్రమాదపరిస్థితి ఏర్పడిందంటూ దాని నెదుర్కొనేందుకు భారతప్రజలంతా సంఘటితపడాలని కోరుతూ నేడు కాంగ్రెసు కార్యవర్గం ఒక తీర్మానం చేసింది.

కళ్యాణిలో జరుగనున్న 59 వ కాంగ్రెసు మహాసభలో ప్రవేశపెట్టేందుకు కాంగ్రెసు కార్యవర్గం సమావేశమై నేడు 9 అధికార తీర్మానాలను తయారుచేసి ప్రకటించింది.

ఇటీవలనే నిర్బంధాన్నుండి విడుదలైన ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్, డాక్టర్ ఖాన్‌సాహెబ్, ఖాన్ అబ్దుల్‌ఖాన్‌గార్లను అభినందించుతూ ఒక తీర్మానం చేసింది.

ఆనఫాలీ, డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ, హరిహరనాథశాస్త్రి మొదలుగా 14 మంది మరణానికి సంతాపం తెలుపుతూ మరొక తీర్మానం చేసింది.

అమెరికా - పాకిస్తాన్ సైనికసంధి పట్ల తన ఆందోళనను వ్యక్తపరుస్తూ కాంగ్రెసు కార్యవర్గం చేసిన తీర్మానం 'స్వాతంత్ర్య, ప్రజాస్వామికాల రక్షణకు ఎంతకాలంగానో కృషిచేస్తున్న అమెరికా' ఆసియా చరిత్రను వెనక్కు తీసుకొనే చర్యను తీసుకోవడమే ఆశ్చర్యాన్ని కలిగించింది. పాకిస్తాన్ ప్రజలపట్ల తన స్నేహభావాన్ని వ్యక్తంచేస్తూ ఉభయదేశాల సన్నిహితంగా సహకరించాలన్న భావాన్ని తెలిపింది. 'ఈ కష్టసమయంలో, భారత ప్రజల శాంతియుతమార్గాలద్వారా దేశాన్ని సంఘటితపర్చాలని తీర్మానంలో స్పష్టం చేశారు.

ఉన్నిపట్టలకు
స్వామీస్ కాఫ్‌కిల్ట్స్
వి. రాజుల కోడు, నెల్లూరు
బి.ఆర్.యస్.ఇండస్ట్రీస్
కాకినాడ.

దుర్గావిలాస్
మిలటరీ భోజనహోటల్
గవర్నరుపేట సెంటర్
విజయవాడ-2

ఈ సమస్యను పరిష్కరించడంలో సాంస్కృతిక, భాషా సమస్యలనేగాక పరిపాలనా, ఆర్థిక సమస్యలను అన్నిటికంటే ముఖ్యంగా భారతదేశ ఐక్యతను దృష్టిలో పెట్టుకోవలసి ఉంటుందన్నారు.

"జాతికి పిలుపు" అనే తీర్మానంలో ప్రజలంతా నిరాడంబరాన్ని అలవరచుకోవాలనీ, జాతీయ ఐక్యత ద్వారా దేశాన్ని సుసంఘటితం చేయడానికి పూనుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఈ తీర్మానాలను ఆరుగంటలపాటు చర్చించిన తరువాత కార్యవర్గం ఆమోదించింది.

కార్యవర్గం మరుసటి రోజుదాకా సమావేశమై కాంగ్రెసు నిర్మాణ సమస్యలను గురించి చర్చించుకుంది.

దురాక్రమణకు ప్రతిఘటన తప్పదు

విశేషాంగ విధానంపై కాంగ్రెసు కార్యవర్గం చేసిన తీర్మానంలో అన్నివేళలలో స్నేహంగా ఉండటమే ఇండియా అభిమతమని పేర్కొన్నారు. అంతర్జాతీయ వ్యవహారాల్లో ఏ రాజ్య కూటమికోసూ కలవని పోరాడన్నది. ఇండియా విధానమని తెలిపారు. అయితే తన అభిమతానికి విరుద్ధంగా ప్రవర్తించేటట్లు చేయడానికి తెచ్చే ఒత్తిడినీ, దురాక్రమణను ఇండియా ఎదిరించి తీరుతుందని తీర్మానంలో స్పష్టం చేశారు.

కొరియా సమస్యపై చేసిన తీర్మానంలో ఇలా ఉంది:

అనేక కారణాలవలన ఉభయపక్ష సైనికాధికారుల మధ్య జరిగిన యుద్ధ విరమణ ఒడంబడికలో పొందుపరచబడిన కార్యక్రమాన్ని నెరవేర్చలేకపోవడం శోచనీయం. ఇంకా పరిష్కారం కాని అంశాలపై రాజకీయ సభ సమావేశమై నిర్ణయం చేయగలదని కాంగ్రెసు మహాసభ ఆశించుకున్నది.

వలస విధానాన్ని నిరసించుకూ, స్వాతంత్ర్యపోరాటాలనుసాగించుతున్న ప్రజలపట్ల సంఘీభావాన్ని ప్రకటిస్తూ మరొక తీర్మానాన్ని కార్యవర్గం ఆమోదించింది.

స్వదేశ సమస్యలపై కాంగ్రెసు కార్యవర్గం మూడు తీర్మానాలు చేసింది.

ఒకటి: రాష్ట్రాల పునర్నిర్మాణం.

రెండు: ప్రణాళిక పని - అభివృద్ధి కార్యక్రమాలు, మూడు: జాతికిపిలుపు.

రాష్ట్రాల పునర్నిర్మాణ సమస్యపై చేసిన తీర్మానంలో ఈ సమస్యపై బహిరంగ వివాదాలు కూడదని కోరారు.

కాంగ్రెస్ మహాసభలో అనధికార తీర్మానాలు

కాంగ్రెసు నగర్, జనవరి 29

కాంగ్రెసు కార్యవర్గం నేడు కళ్యాణి మహాసభలో చర్చించదానికి తన ప్రతినిధుల పంపిన 12 అనధికార తీర్మానాలను పత్రికలకు విడుదల చేసింది. ఈ తీర్మానాలను రేపు జరిగే వివిధ నిర్ణయసభ పరిశీలించుతుంది.

వీటిలో "భూదాన, గంగా త్రిదానం"పై శ్రీ గౌరీశంకర్ ఆచార్య (రాజస్థాన్) పంపిన తీర్మానాన్ని సభవారు ఆమోదించే అవకాశం కలదని ఇక్కడ అభిజ్ఞవర్గాల్లో అనుకొంటున్నారు.

మహాసభకు హాజరయ్యేందుకుగాను ఇప్పటికే దాదాపు మూడువేలమంది ప్రతినిధులు, కార్యకర్తలు, ప్రేక్షకులు వివిధ రాష్ట్రాలనుండి వచ్చారు. పశ్చిమ బెంగాల్ నుండి చాలమంది ప్రేక్షకులు రావచ్చునని అనుకొంటున్నారు. ప్రతినిధుల సంఖ్యలో బీహార్ దే అగ్రస్థానం అని చెప్పబడుతున్నది. బీహార్ నుండి కాదాపు వందమంది ప్రతినిధులు హాజరవుతున్నారు.

శ్రీమతి విజయలక్ష్మి పండిట్, కాశ్మీర్ ప్రధాని బక్షి, గులామ్ మహమ్మద్ శ్రీమతి పద్మజానాయుడు, కేంద్ర మంత్రి అజిత్ ప్రసాద్ జైన్ గార్లు రేపుదయం వస్తారు.

పాక్-భారత ప్రధానుల సభ

మహమ్మదాలీ సూచనకు నెహ్రూ విముఖత

న్యూఢిల్లీ, జనవరి 19

కాశ్మీర్ మున్నగు విషాదాస్పద విషయాలను చర్చించడానికి ఫిబ్రవరిలో పాక్-భారత ప్రధానుల సమావేశాన్ని జరపాలని పాకిస్తాన్ ప్రధాని ఇటీవలనూచించాడు. నెహ్రూ ఇందుకు ఇష్టపడలేదని తెలుస్తుంది. నెహ్రూ ఇవాళనే పాక్ ప్రధానికి జవాబు పంపాడని తెలుస్తుంది.

పాకిస్తాన్‌కు అమెరికా సైనిక సహాయం అందవలనట్లు పరిస్థితి పూర్తిగా మారిపోయిందనీ పరిస్థితులు ఇలా నష్టపడుతూ వస్తేనే కాశ్మీర్‌ను గురించి గానీ మరో వివాదం గురించిగాని చర్చించడం వల్ల ప్రయోజనం శూన్యమనీ నెహ్రూ జవాబు చెప్పినట్లు తెలుస్తుంది.

ద్వితీయ ప్రపంచ యుద్ధానంతరం ఇరాన్‌కు అమెరికా ఇచ్చిన సహాయం లాంటిదే పాకిస్తాన్‌కు అది తీసుకువచ్చునని తెలుస్తుంది. పాకిస్తాన్‌కు అమెరికా ఇచ్చే సహాయం సాలీనా 2½ కోట్ల డాలర్లుంటుందనీ, ఈ సహాయం 7 లేక 8 ఏండ్ల వరకు ఉండవచ్చునని అనుకొంటున్నారు. అమెరికా కాంగ్రెస్‌లో సైనిక ఖర్చుల బిల్లులు వచ్చినపుడు దీని వివరాలు తెలుస్తాయి.

నైరోబీలో ఆఫ్రికన్లపై హత్యాకాండ

నైరోబీ, జనవరి 20

ఆఫ్రికా ఒక గ్రామాన్ని బ్రిటిష్ సేనలు చుట్టుముట్టగా ఆ వలయాన్ని ఛేదించుకోడానికి ప్రయత్నించగా ఇద్దరు ఆఫ్రికన్లను సైనికులు కాల్చి చంపారు. ఇందులో ఒకరు స్త్రీ.

నైరోబీలోని ఒక విలాసవంతమైన హోటల్లో దొంగతనం జరిగిన సందర్భంలో ఒక ఆఫ్రికావాసిని చంపారట.

పోలీసులు నల్లుని అరెస్టుచేశారు. ఇవాళ రెండుసార్లు 2500 మంది ఆఫ్రికన్లను రెండుసార్లు సోదాచేశారు.

సోవియట్ రచయితలకు సంపూర్ణ స్వాతంత్ర్యం

పత్రికా గోష్ఠిలో సోవియట్ సాంస్కృతిక ప్రతినిధివర్గ నాయకుని వివరణ

బొంబాయి, జనవరి 20

"సోవియటు యూనియన్‌లో రచయితలకీ, కళాకారులకీ పనిలో సంపూర్ణ స్వాతంత్ర్యం ఉంది" అని నిన్న యిక్కడ జరిగిన పత్రికా విలేఖరుల గోష్ఠిలో సోవియటు సాంస్కృతిక ప్రతినిధివర్గ నాయకుడు, సోవియటు సాంస్కృతిక వ్యవహారాల ఉపమంత్రి అయిన నికోలాయ్ బెస్పాలోవ్ వెల్లడిచేశారు.

సోవియటులో సెన్సారు చేయటమనేది "ప్రభుత్వరహస్యాలకుమాత్రమే పరిమితమై వున్నదనీ, పిల్లలు, ఫయేటర్లు ఎప్పుడూ సెన్సార్ చేయబడవనీ కూడ ఆయన విలేఖరులతో అన్నారు.

ఇంకా యిలా అన్నారు:

"కళా, సంస్కృతులను అభివృద్ధి పర్చడంలో సోవియటు ప్రభుత్వం అమితమైన శ్రద్ధను చూపిస్తున్నది. సాంస్కృతిక కార్యకలాపాలకై చాల మొత్తం కేటాయించబడింది.

"కళకు సంబంధించి నంతవరకు సోవియటు ప్రజల సర్వాంగవికాసానికే తీర్చటమనేదే సోవియటు ప్రభుత్వం యొక్క విధానం.

"మాదేశంలో అనేకజాతులుండటం వల్ల ఉన్న 16 రిపబ్లిక్కుల్లోనూ కళాభివృద్ధికై ప్రభుత్వం శాఖల్ని ఏర్పాటు చేసింది కళాకారులకు ఎన్నో బహుమతులిచ్చింది.

కళలపై అభివృద్ధిని అధికం చేయడంలోనూ ప్రభుత్వం ఇచ్చే బహుమానాల్లోనూ స్టాలిన్ బహుమతి అత్యున్నతమైనదనికూడ బెస్పాలోవ్ వెల్లడిచేశారు. అతి నిమ్నబంధిత కళాకారులకు ప్రభుత్వం గౌరవభృతులు యిస్తుందనీ, థియేటర్లలో వుండే కళాకారులకు స్థిరమైన జీతాలను ప్రభుత్వం ఏర్పర్చిందని బెస్పాలోవ్ అన్నారు. పని జీతాలు నెలకు 2320 రూపాయల నుండి 8120 రూపాయలదాకా వుంటాయన్నారు. థియేటర్లలో ప్రవేశరుసుం రూపాయి నుండి 9 రూపాయల దాకా వుంటుందన్నారు. కొన్ని కొన్ని థియేటర్లలో రు 5-8-0 నుంచి 40 రూపాయలదాకా కూడా వున్నదన్నారు.

సోవియట్‌లో కళాకారులకు ప్రభుత్వమిస్తున్న సౌకర్యాలు

సోవియట్ కళాకారులకు ఉచిత వైద్యసౌకర్యంతోపాటు తదితర సౌకర్యాలుకూడా ఏర్పాటుచేయబడ్డాయని బెస్పాలోవ్ అన్నారు. వయోవృద్ధులకు వారివారి జీతాలనుబట్టి 40 శాతం నుంచి 60 శాతంలదాకా పెన్షన్లు కూడా ప్రభుత్వం యిస్తోందన్నారు. ఆయన మాస్కోలోని బోల్షోయ్ థియేటరును ఉదహరిస్తూ అక్కడ సుమారు 3 వేలమంది పనిచేస్తున్నారనీ, వారికి స్వంత ఆసుపత్రి వున్నదనీ తెలియపర్చారు.

సోవియట్ యూనియన్‌లో 500 థియేటర్లలో 42 భాషల్లో ప్రదర్శించబడిన కళాఖండాల్లో సుమారు 40 వేల మంది కళాకారులు పాల్గొన్నారన్నారు.

నాట్యప్రదర్శనం ప్రధానంగా పెట్టుకున్న ఈ 500 థియేటర్లూ కాక ఎమెచ్యూర్ సంఘాలు దేశంలో 8 లక్షలున్నాయన్నారు. వాటిల్లో 50 లక్షల సభ్యత్వం వుందన్నారు. సోవియట్ యూనియన్‌లో రచయితల సంఘాలున్నాయనీ, అందులో నాటక రచయితలుగూడా సభ్యులుగా వున్నారనీ, గేయకవులను కూడా సంఘాలున్నాయనీ బెస్పాలోవ్ వివరించారు.

సూడాన్‌లో కమ్యూనిజంపై దాడి

కమ్యూనిజాన్ని అణచడానికి తూర్పు సూడాన్ ప్రభుత్వం ఒక ప్రత్యేక గూఢచారుల శాఖను ఏర్పరచిందని ఆంతరంగిక వ్యవహారశాఖమంత్రి శేడు తెలియజేశారు.

అంతర్జాతీయ సంప్రతింపులలో జనచైనా పాల్గొనటం అవసరం

యూరప్, ఆసియాసమస్యల పరిష్కారానికి ఇది అవసరమని 'ప్రవదా' పత్రిక హెచ్చరిక

మాస్కో, జనవరి 19

ప్రపంచంలో ఉద్రిక్తతను తగ్గించాలంటే, యూరప్ సమస్యలను పరిష్కరించడం ఒక్కటేచాలదు. ఆసియాలోని ప్రధాన సమస్యలనుకూడా పరిష్కరించవలసి యుంటుంది - అని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక "ప్రవదా" నేడు వ్యాఖ్యానించింది.

బెర్లిన్‌లో జరుగనున్నశాల్లు అగ్రరాజ్య విదేశాంగ మంత్రుల సమావేశం గురించి వ్యాఖ్యానిస్తూ "ప్రవదా" ఇంకా ఇలా వ్రాసింది.

"బెర్లిన్ సంప్రతింపులలో యూరప్ సమస్యలేగాక ఆసియాలోని వివాద సమస్యలను గూడ చర్చించి పరిష్కరించడం అవసరం.

"చైనా ప్రజారిపబ్లిక్ ఆసియాలోనే గాక ప్రపంచంలో కల్లా పెద్దరాజ్యం. అంతర్జాతీయ సమస్యలను ఆసియాకు సంబంధించిన సమస్యలను పరిష్కరించటంలో అది తప్పకుండా పాల్గొనాలి.

"50 కోట్ల ప్రజల అభిప్రాయాన్ని వ్యక్తంచేసే చైనా ప్రజా రిపబ్లిక్ ప్రభుత్వాన్ని నిర్లక్ష్యం చేయడం అసాధ్యం"

చైనాతో సహా అయిదు అగ్రరాజ్యాలసభ జరపాలనీ, ఐ.రా.సభలో చైనాకు స్థానం తీయాలనీ, "ప్రవదా" కోరింది. ఇంతేగాక శాంతి భద్రతల సమస్యలను చర్చించే టప్పుడు చైనా పాల్గొనాలనీ, అది పాల్గొన్నపుడే ప్రపంచంలోని ఉద్రిక్తతనుతగ్గించడం సాధ్యమౌతుందనీ "ప్రవదా" తెలియజేసింది.

పాకిస్తాన్ 'విభీషణుడు'

లీగ్‌కు వ్యతిరేకంగా పాక్ ప్రధాని సోదరుని ప్రచారం

ఢాకా, జనవరి 20

తూర్పు బెంగాల్‌లో జరగనున్న ఎన్నికలలో పాకిస్తాన్ ప్రధాని మహమ్మదాలీకి వ్యతిరేకంగా అతని సోదరుడు ఉమర్ అలీ చౌదరీ ప్రచారం చేస్తున్నాడు.

ఉమర్‌అలీ, బెంగాల్ మాజీ ప్రధాని సుహ్రావర్దీకి కార్యదర్శి. 27 ఏండ్ల ప్రాయంవాడు. పాశ్చాత్య విద్యాభ్యాసం చేసిన వ్యక్తి. ముస్లిం లీగ్‌కు వ్యతిరేకంగా తీవ్రంగా ప్రచారం చేస్తున్నాడు.

"లియాఖత్ అలీఖాన్ కన్నా, ఖ్వాజా నజముద్దీన్‌కన్నా మహమ్మదాలీ ఏ మంత మంచివాడుకాదు. అందరూ పాకిస్తాన్‌ను నాశనం చేసిన, చేస్తున్న వ్యక్తులే." అని ఉమర్ అలీ అన్నాడు.

1948-49 లో తాను లండన్‌లోని పాకిస్తాన్ హై కమిషన్ కార్యాలయంలో పనిచేశానని ఉమర్ అలీ పత్రికా విలేఖరులకు తెలియజేశాడు.

"అప్పుడు పాకిస్తాన్‌లో అవినీతి, బంధుప్రీతి హెచ్చుగావుంది. అప్పుడు లియాఖత్ అలీఖాన్, నజముద్దీన్‌లు అప్పుడు పాకిస్తాన్‌కు అధినేతలు. వారు దేశాన్ని నాశనంచేస్తున్నారని తెలుసుకున్నాను. అందుకే నా పదవికి రాజీనామాచేసి ప్రతిపక్షంలో చేరాలని నిశ్చయించుకొన్నాను. 1950 లో పాకిస్తానుకువచ్చి అవామీలీగ్‌లో చేరాను" అని ఉమర్ అలీచౌదరీ తెలియజేశాడు.

ఉమర్ అలీ ఇప్పుడు సుహ్రావర్దీకి కార్యదర్శి. ఉమర్ అలీ అందగాడే గాక, కవి, రచయిత కూడాను. అతని గ్రంథాలను కరాచీలో ప్రచురించారు. అతని కవితను విదేశ పత్రికలు కూడా ప్రచురించాయి. విభజనకు పూర్వం కలకత్తాలో రేడియోలో ఇంగ్లీషులో వార్తలు చెప్పేవాడు, ఉపన్యాసాలు చేసేవాడు.

పాకిస్తాన్ ప్రధానికి ఉమర్ అలీ గాక ఇంకా నలుగురు సోదరులున్నారు. అయితే వారెవరూ రాజకీయాలలోలేరు. ఉద్యోగాలలోనూ, వర్తకంలోనూ వున్నారు. ఈ ఎన్నికలలో ప్రధాని మహమ్మదాలీగాని, ఉమరాలీగాని స్వయంగా పోటీ చేయడంలేదు. కాని పాక్ ప్రధాని పిన తండ్రి హాసన్ అలీ లీగ్ టికెట్‌పై పోటీచేస్తున్నాడు.

మలబార్ టెనన్సీ బిల్లుకు ముద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్లో ప్రతిపాదించబడిన సవరణలన్నీ వీగిపోయాయి.

ఖైదీల అపహరణ

(1 వ పేజీ తరువాయి)

అక్కడికిరాడానికి వీలులేదనీ, ఇకంతా 'మా వ్యవహారమే' అనీ అమెరికా అధికారులు అడ్డగించారు. అందువల్ల ఖైదీలను ఖైదీ కమిషన్ కార్యాలయంవద్దకు తీసుకువెళ్లి తనిఖీ చేయవలసి వచ్చింది. అంతేగాని, అమెరికన్ల అక్రమ ప్రవర్తనను భారత అధికారులు నిరోధించేందుకు ప్రయత్నించలేదు.

నిన్న జనరల్ తిమ్మయ్య, అమెరికన్ సైనికోద్యోగి జనరల్ బ్రియాన్ విద్దరూ, ఖైదీల నుద్దేశించి ప్రసంగించినప్పుడు, "మార్షిడిని కోరదలచుకొన్నవారికి అలా కోరేందుకు ఇప్పటికీ అవకాశం ఉంది"నని ఖైదీలతో చెప్పవలసిందని బ్రియాన్‌ని తిమ్మయ్య కోరాడు. కాని, బ్రియాన్ అందుకు నిరాకరించాడు.

గత రాత్రంతా ఉత్తరాదివారు లౌడ్ స్పీకర్లద్వారా, "మార్షిడినికోరేందుకు మీకు ఇదే ఆఖరు తరుణం. ఈ అవకాశాన్ని జారవిడుస్తే, దీర్ఘకాలం పోరాడవలసి వస్తుం"దని ఖైదీలను హెచ్చరించారు.

అమెరికా సర్వసేనాని జనరల్ హల్, అమెరికా ప్రభుత్వ సైనికశాఖ మంత్రిరాబర్ట్‌స్టీవెన్స్, దక్షిణకొరియా ప్రధానిపాయ్ టూ చిన్, చాంగ్ సైషిక్ రాయబారి జాంగ్‌టున్ యువాన్‌లు, ఖైదీల అప్పగింతను స్వయముగా పరిశీలించారు.

ఫార్మోజాకు చైనా ఖైదీల తరలింపు

ఖైదీశిబిరాలను విడిచివచ్చిన చైనా ఖైదీలను సరాసరి ఇంచాన్ హార్బరుకు పంపి, అక్కడ కెంటకీ నౌకల్లోకి ఎక్కించి ఫార్మోజాకు పంపించి వేయడానికి అన్ని ఏర్పాట్లు జరిగాయి.

ఈనెల అర్ధరాత్రి లోగా అయిదు వేలమంది చైనావారిని ఫార్మోజాకు పంపుతున్నారు. మొదటిజట్టు అప్పుడే బయలుదేరింది.

ఐ. రా. స. పక్షపు ఖైదీలను స్వీకరించేందుకు ఉత్తరాది వారి నిరాకరణ

ఎవరి ఖైదీలను వారికి అప్పగించివేయడానికి జనరల్ తిమ్మయ్య చేసిన నిర్ణయం అక్రమమైనదని కాబట్టి, దానినమరించి ఐ. రా. స. పక్షపు ఖైదీలను స్వీకరించేందుకు తాము సిద్ధంగా లేమని, ఉత్తరాది ప్రతినిధివర్గ నాయకుడు జనరల్ లీ-సాంగ్-చో తిమ్మయ్యకు తెలిపాడు. ఆ ఖైదీలపై ఖైదీకమిషన్ కాపుదల కొనసాగాలని కోరాడు.

బ్రిటిష్ పాలకవర్గాల సంబరం

లండన్, జనవరి 20

ఈనెల బ్రిటిష్ పార్లమెంటు సభలో విదేశాంగమంత్రి ఈడెన్, ఐ. రా. స. పక్షానికి ఉత్తరాది ఖైదీల అప్పగింత ప్రారంభ మయిందని ప్రకటించి సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

ఈ ఖైదీలను జనవరి 23 తర్వాత స్వతంత్ర పౌరులుగా ప్రకటించి పూర్తిగా వదలివేయడానికి ఐ. రా. స. పక్షం నిశ్చయించిందని అతను తెలిపినప్పుడు మరొకసారి హర్షధ్వానాలుచెలరేగాయి.

"ఇప్పుడు కొరియాలో తీవ్రపరిస్థితు లేర్పడ వచ్చును. కాబట్టి ఐ. రా. స మహాసభను బలపరచండి" అని లేబర్ పార్టీ సభ్యుడు ఆర్థర్ హెండర్సన్ అన్నాడు. అంతే కాకుండా, కొరియా రాజకీయ సమావేశానికి ప్రతిబంధకం కాగల ఏ చర్యా తీసుకోకూడదన్నాడు.

"జనవరి 23 తరువాత ఈ ఖైదీల నందరినీ విడుదల చేయాలనేదే మొదటి నుండీ బ్రిటిష్ ప్రభుత్వపు అభిప్రాయం. ఇప్పుడా పని జరగడంవల్ల తీవ్ర పరిస్థితు లేర్పడవలసిన కారణం మాకేమీ కనబడడంలే . . ఐ. రా. స. సమావేశం గుం. 295 లేదీలోగా చేయవలసిన జవాబు పంపవలసిఉంది. తరువాత జరిగే ఘటనలపై మాజవాబు ఆధారపడి ఉంటుంద"ని ఈడెన్ జవాబు చెప్పాడు.

"చైనా ఖైదీలలో బలంవంతంగా ఎవ్వరినీ ఫార్మోజాకు పంపకూడదని"ని హెండర్సన్ అన్నాడు.

"ఖైదీలంతా తాముగడ 'ఫార్మోజా, ఫార్మోజా' అని అరిచి, తమ అభిప్రాయాలను స్పష్టం చేసిన వారే" అని ఈడెన్ అన్నాడు.

"ఇప్పుడు దారిలో వారు మరొకటి అరిచి చెబుతే, ఆ ప్రకారంగానే చేస్తాము", అనికూడా అతనన్నాడు అంతా నవ్వారు.

ఇండియాకు ఆస్ట్రేలియా అభినందనలు

మెల్బోర్న్, జనవరి 20

కొరియా సమస్య విషయంలో ఇండియా ఎంతో చాకచక్యంగా వ్యవహరించిందని ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి రిచార్డ్ కేసీ అన్నాడు.

"ఖైదీల సమస్య అనే అడ్డంకి ఇప్పుడే విధంగా తొలగిపోవడంతో, కొరియా రాజకీయ సమావేశం గురించి సంప్రతింపులకు సాఫీగా సాగగలదన్నాడు.

ధాకెక్ తిరిగి ఫ్రెంచి సేనల వశం

సైగాన్, జనవరి 20

ఫ్రెంచి సైన్యాలు నేడు లావోస్ మధ్యభాగంలోని ధాకెక్ నగరాన్ని తిరిగి వశపరచుకొన్నాయి. క్రిస్మస్ పండుగనాడు ఈ నగరం వియత్ మిన్ వశపరచుకొంది. నగరాన్ని వశపరచుకొన్నపుడు పెద్ద ప్రతిఘటనజరగలేదని తెలుస్తుంది.

ఈ నగరాన్ని తిరిగి స్వాధీనపరచుకొన్నందున ఇదివరలో తెగిపోయిన ఉత్తర, మధ్యలావోస్‌ల సప్లయి రహదారి తిరిగి ఏర్పడుతుంది.

బజారుధరలు

విజయవాడ, జనవరి 21

(మధ్యాహ్నం గం. 1-0)

బంగారం ధరలు

	రు.	అ.	పై.
మేలిమి : పుట్లూ	84	4	0
నగానా	83	4	0
నగరము	57	4	0
వెండి : 100 తులములు	155	0	0
1 తులము	1	9	6

ధాన్యం ధరలు

	పాత		కొత్త	
24 సెంబరు	రు. 29	0	0 24	0 0
కంకనన్నాలు	27	8	0 22	12 0
12 సెంబరు	26	0	0 21	4 0
అత్కాట్కు	25	8	0 20	8 0
కనుము	25	0	0 20	8 0
కొణామణి	25	0	0 20	8

బియ్యం ధరలు

	పాత	
24 సెంబరు	66	0 0
కంక సన్నాలు	63	0 0
12 సెంబరు	57	0 0
అత్కాట్కు	56	0 0
కనుము	55	0 0
కొణామణి	55	0 0

అ స రా లు

మినుములు 240 పౌ॥	52	0	0
కందులు పాత 29/- కొత్త	28	10	0
వల్ల పెసలు (సూగాణి)	36	0	0
పచ్చపెసలు 230 పౌ॥	36	0	0
,, (మెట్టది)	38	8	0
శెనగలు (కంజాలు)	49	0	0
ధనియాలు 90 పౌనులు	25	0	0
నువులు	31	0	0
ఆముదాలు	42	0	0
మంచదార (ఉయ్యూరు)	91	0	0
,, (విజేత)	87	4	0
బెల్లం మణుకు 5 8 0	5	12	0
మిర్చి మణుకు 20 0 0	28	0	0
పసుపెనగ పప్పు 177 పౌ॥	40	0	0
,, నూనె మణుకు	16	0	0
,, కేక్ 160 పౌ॥	15	8	0
,, పిండి 160 పౌ॥	16	8	0
కొబ్బరికాయలు 1000 కొత్త	178/-		
కొబ్బరినూనె డబ్బా	34	8	0

NEW DESIGN OF
Carbide gas Petromax
Rs. 16 only
Postage
Rs. 5 Extra
10 years
Guaranteed
Rs. 36 Plus
postage
Rs. 5 after
three
weeks.
Place your
order to
avoid disap-
pointment.
correspon-
dence in
English.
LUCKY TRADING COMPANY,
2-B, Beadon Street,
CALCUTTA—6

ప్రకటన

నేను అందరికీ యిందువూలమగా తెలియజేయునది ఏమనగా జక్కలపురం, ముదునూరు గ్రామాలలో నా కోధులు జాన్పై ప్రోనోటును వారివారి స్నేహితులవగైరాల పేర్లతో సృష్టించవలెనని ఆలోచించుచున్నట్లు తెలియవచ్చినది అటువంటిని నన్ను ఏవిధంగానూ బైండు చేయజాలవని, నేను ఎవ్వరికి ఏ విధమైన బాకీలు యివ్వవలసిలేదని యీ ప్రకటనద్వారా తెలియజేయుచున్నాను

పాలడుగు పూర్ణ బసవయ్య,
ముదునూరు (కృష్ణాజిల్లా)

టెండరు నోటీసు

చెరువుజమ్ములపాలెంపంచాయితీలో మెటలు రోడ్లు వేయుటకున్నూ, చెరువుల త్రవ్వించుటకున్నూ షుమారు రు. 28,54 /- లు విలువగల పనులు చేయించుటకుగాను శ్రీ పంచాయితీ ప్రెసిడెంటుగారిచే 29-1-54 తేదీ సాయంత్రము 2 గంటల వరకు సీల్డు టెండర్లు తీసుకొనబడును. టెండరు పెట్టువారు ఎస్టిమేటు విలువలో నూటికి రు 5-0-0 చొప్పున ముందుగా డిపాజిటు చెల్లి పనులయును. టెండరు ఫారములు ఒకటికి రు. 2-0-0 లు చొప్పున సప్లయి చేయబడును. మిగతా వివరములు ఆఫీసు పని చేయుకాలమందు గుమాస్తాగారి వద్దనుండి తెలుసుకొనవచ్చును

(సం॥) కావు వెంకటేశ్వర్లు,
ప్రెసిడెంటు, పంచాయితీ
చెరువు జమ్ములపాలెం, తి 19-1-54

22—1—54

శ్రీమల్లికా మందిరం
చంద్రహారం
రామారావు, సావిత్రి, శ్రీరంజని,
8 వ వారం నూరు ఆటలు

శ్రీ ఈశ్వరమహాల్
బొలనాగమ్మ
డా॥ సుబ్బారావు, పుష్పవల్లి,
కాంచనమాల
రెండు ఆటలు

రేడియో మహాల్
ఉషాకిరణ్
గీతాబాలి, నిమ్మి, తజల్‌ఖాన్
మిర్జాముప్రఫ్
మూడు ఆటలు

శ్రీలక్ష్మి టాకీస్
సారథి చిత్రం
అంతా మనవాళ్లే
యస్. వి. రంగారావు, సి ఎస్. ఆర్.
నరసింహారావు, కృష్ణకుమారి, జమున
2 వ వారం మూడు ఆటలు

శ్రీమంగతి సినిమా
ప్రేమ లేఖలు (తెలుగు)
నర్గీస్, రాజకపూర్
5 వ వారం మూడు ఆటలు

శ్రీ లక్ష్మి టాకీస్
షహెన్‌షా
(పంచరంగుల చిత్రం)
కామినీకౌశల్, రంజన్, ఆగా
ప్రతిరోజూ 3 ఆటలు

చిట్ టెండర్ నోటీసు

నీళ్లు టెండర్లు యీ క్రింది వ్రాసిన పనులకు వాటి ఎదురుగా చూపిన తేదీలలోగా యీ క్రింది సంతకం చేసినవారికి చేరునట్లు కోరబడుచున్నవి. ప్రతి పనికి ఎదురుగా ప్రత్యేకించి చూపిన మొత్తమును చెల్లించి కర్నూలు పి. డబ్ల్యు. డి. స్పెషల్ డివిజన్ ఎగ్జిక్యూటివు ఆఫీసుగారి ఆఫీసులో ఎదురుగా చూపిన కాలములో టెండరు కాగితములు పెట్టుటకు పొందవచ్చును.

1. ఛీఫ్ ఇంజనీర్ల ఆఫీసు భవనములు
(ఎ) టెండర్లు చేరవలసిన తేదీ 8-2-1954
(బి) షెడ్యూళ్ళు యిచ్చుట 27-1-1954 ఆ పైన ఆఫీసు పనిచేయు గంటలలో
(సి) డిపాజిటు ధనం రు. 3750/-
(డి) టెండరు షెడ్యూళ్ళ ధర రు. 15/- (అక్షరం పన్నుతో సహా) వాపసు యివ్వబడదు.

2. అసెంబ్లీ హాలు
(ఎ) టెండర్లు చేరవలసిన తేదీ 8-2-1954
(బి) షెడ్యూళ్ళు ఇచ్చు తేదీ 27-1-1954, ఆ పైన ఆఫీసు పనిచేయు గంటలలో
(సి) డిపాజిటు ధనం రు. 2500/-
(డి) టెండరు షెడ్యూళ్ళ ధర రు. 15/- (అక్షరం పన్నుతో సహా) వాపసు యివ్వబడదు.

3. స్టేట్ అతిథుల భవనం
(ఎ) టెండర్లు చేరవలసిన తేది 15-2-1954
(బి) షెడ్యూళ్ళు యిచ్చుతేదీ 5-2-1954, ఆ పైన
(సి) డిపాజిటు ధనం రు. 2500/-
(డి) టెండర్ షెడ్యూళ్ల ధర రు. 10/- (అక్షరం పన్నుతో సహా) వాపసు యివ్వబడదు.

4. మూడు బ్లాకులుగా సెక్రటరీయేట్ భవనాలు
(ఎ) టెండర్లు చేరవలసిన తేదీ 15-2-54
(బి) షెడ్యూళ్ళు యిచ్చుతేది 5-2-54, ఆ పైన
(సి) డిపాజిట్ ధనం రు. 2500/- బ్లాకు 1 కి
(డి) టెండర్ షెడ్యూళ్ళ ధర రు 10/- (అక్షరం పన్నుతో సహా) ప్రతి బ్లాకు సెట్టు 1 కి- వాపసు యివ్వబడదు.

5. రాజభవనముయొక్క, ఆహ్వానమందిరం, అతిథులభవనములకు
(ఎ) టెండర్లు చేరవలసిన తేదీ 15-2-1954
(బి) షెడ్యూళ్ళు ఇచ్చుతేది